# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 182 పేజీలు - 8 సోమవారం 26 మే 2025


## తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ మునీర్ కన్నుమూత



తొలి అక్షరం/హైదరాబాద్,మే 25: తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ ఎండీ మునీర్ కన్నుమూశారు. గత కొంత కాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన గచ్చిబౌలిలోని ఒమెగా హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్నారు. పరిస్థితి విషమించడం తో శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత తుదిశ్వాస విడిచారు. గతంలో సింగరేణిలో పనిచేసిన ఆయన వీఆర్ఎస్ తీసుకున్నారు. దశాబ్దాల పాటు జర్నలిస్టుగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా చేపట్టిన సకల జనుల సమ్మెలో సింగరేణి జేఏసీకి కన్వీనర్‌గా వ్యవహరించారు.

# అజేయ సైనిక శక్తి, అపార మోడీ యుక్తి

- ఎన్‌డిఎ కీలక సమావేశంలో తీర్మానం
- ఆపరేషన్ సిందూర కీలకమని ప్రశంస
- ప్రధాని సముచిత నిర్దేశక విజయమని వెల్లడి




తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 25: దేశ సాయుధ త్రివిధ సైనిక బలగాల శక్తి సామర్థ్యాలను , ప్రధాని మోడీ నాయకత్వ పటిమను బిజెపి సారధ్య ఎన్‌డిఎ కొనియాడింది. ఈ మేరకు ఆదివారం ఇక్కడ జరిగిన ఎన్‌డిఎ విస్తృత సమా వేశంలో తీర్మానం వెలువరించారు. ఈ సమావేశంలో ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు , ఉప ముఖ్యమంత్రులు ఇతర నేతలు పాల్గొన్నారు. పహల్గాం దాడికి ప్రతీకార చర్యగా చేపట్టిన ఆపరేషన్ సిందూర దశలో భారతీయ సైన్యం కనబర్చిన ధైర్యసాహసాలను ఈ సందర్భంగా భేటీలో ప్రస్తుతించారు. సకాలంలో సరైన మార్గ నిర్దేశనంతో , అంతకు మించిన జాతీయ సమన్వయంతో ప్రధాని మోడీ తమ నాయకత్వ లక్షణాలను కనబర్చారని పేర్కొంటూ తీర్మానం ఆమోదించారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ ప్రతిపాదిత తీర్మానాన్ని శివసేన నేత, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ బలపర్చారు. భారతీయుల ఆత్మవిశ్వాసాన్ని , మనో నిబ్బరాన్ని ఆపరేషన్ సిందూర మరో మారు వివరాలు 2లో

## సరస్వతి పుష్కరాల్లో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



తొలి అక్షరం/భూపాలపల్లి:మే 25: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సరస్వతి పుష్కరాల్లో పాల్గొన్నారు. హెలికాప్టర్‌లో కుటుంబ సమేతంగా కాళేశ్వరం చేరుకున్న జిష్ణుదేవ్ వర్మకు మంత్రి శ్రీధర్‌బాబు, అధికారులు స్వాగతం పలికారు. త్రివేణి సంగంమం వద్ద గవర్నర్ దంపతులు పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం ముక్తేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. కాగా, కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలకు భక్తుల రద్దీ కొన సాగుతున్నది. సోమ వారంతో పుష్కరాలు ముగియనున్నాయి. దీంతో త్రివేణి సంగమ ంలో పుణ్యస్నానం ఆచరించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. కాళేశ్వరం నుంచి సిరోంచ బ్రిడ్జి వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సుమారు 3 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపో యాయి. రద్దీని దృష్టిలో పెట్టుకొని అధికారులు వన్ వే ఏర్పాటు చేసినా ట్రాఫిక్ జామ్ అయింది.





## 4 రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు..

తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 25:దేశంలోని పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు భారత ఎన్నికల సంఘం వెల్లడించింది. గుజరాత్, కేరళ, పంజాబ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించింది. జూన్ 19 (గురువారం)న ఉప ఎన్నికలకు పోలింగ్ జరుగుతుందని.. జూన్ 23 (సోమవారం)న ఓట్ల లెక్కింపు నిర్వహిం చనున్నట్లు తెలిపింది. గుజరాత్‌లో రెండు.. కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్‌లలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరుగుతాయని ఈసిఐ తెలిపింది.


# రోహిణి కార్తెలో భారీ వర్షాలు!

- ముందుగానే ఆరంభమైన వర్షాకాలం..!
- వ్యవసాయానికి సన్నద్ధమవుతున్న రైతులు



తొలి అక్షరం/హైదరాబాద్,మే 25: ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే ఈ ఏడాది రోహిణి కార్తెలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. రోహిణి కార్తె లో రోళ్లు పగులుతాయని నానుడి ఉంది. త్రీవమైన ఎండలకు మారు పేరుగా రోహిణి కార్తెను భావిస్తారు. ప్రతి సంవత్సరం 15 రోజులు పాటు రోహిణి కార్తెలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తాడు. ఈ ఏడాది రోహిణి కార్తె మే 25వ తేదీతో ప్రారంభమై జూన్ 8వ తేదీతో ముగియనుంది. ఎనిమిది రోజుల ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళను వివరాలు 2లో

## జపాన్‌ను దాటేశాం.. 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్: నీతి ఆయోగ్



తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 25: జపాన్‌ను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే నాలుగోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం చెప్పారు.దేశ నామమాత్రపు జీడీపీ 4 ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని తెలిపారు. 2024 వరకు భారత్ ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నది. 'వీక్షిత్ రాజ్య ఫర్ వీక్షిత్ భారత్ 2047' అనే అంశంపై శనివారం ఢిల్లీలో 10వ నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశం జరిగింది. తర్వాత నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీవీఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) డేటా ప్రకారం.. భారత ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్ల మార్కును చేరుకున్నట్లు చెప్పారు."నేను చెప్పినట్లుగా మనం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగాం. మనది 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ. ఇది నా డేటా కాదు.. IMF డేటా. నేడు భారత్, జపాన్ కంటే పెద్ద ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందింది. యునైటెడ్ స్టేట్స్, చైనా, జర్మనీ మాత్రమే మనకంటే పెద్ద ఆర్థిక వ్యవస్థలుగా ఉన్నాయి. మనం వేసుకున్న ప్రణాళికకు కట్టుబడి ఉంటే.. మరో 2, 2.5 నుండి 3 సంవత్సరాల లోనే ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతాం" అని సుబ్రహ్మణ్యం అన్నారు.


# తెలంగాణకు బిజెపి ద్రోహం చేస్తోంది




- తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకుండా..అనుమతులు లేని ఎపి ప్రాజెక్టులకు కేంద్రం నిధుల వర్షం కురిపిస్తోంది
- కేంద్రం తన చేతిలో ఉందని ఎపి సిఎం చంద్రబాబు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు
- ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి గోదావరి బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ వ్యతిరేకిస్తుందని ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్ళనన్న సిఎం, అందరి కంటే ముందే వెళ్లి కూర్చున్నారు
- రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే.. సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ ఎందుకు మాట్లాడటం లేదు: మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు

తొలి అక్షరం/హైదరాబాద్,మే 25: తెలంగాణ రాష్ట్రానికి బిజెపి ద్రోహం చేస్తోందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకుండా.. అనుమతులు లేని ఎపి ప్రాజెక్టులకు కేంద్రం నిధుల వర్షం కురిపిస్తోందని విమర్శించారు. ఎపికి ఒక నీతి.. తెలంగాణకు మరొక నీతి అన్నట్లు కేంద్ర ప్రభుత్వం వ్యహరిస్తోందని ఆరోపించారు. బిజెపికి తెలంగాణ పట్ల సవతి తల్లి ప్రేమ ఎందుకు..? అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హెూదా వివరాలు 2లో

## ఉగ్రవాదులను లోపలికి చొరబడి కొడుతాం: ఎంపి శశి థరూర్



- సిందూర్‌పై అమెరికాలో థరూర్ బృందం

## మిస్ ఇంగ్లండ్ మిల్లాకు వేధింపులు... దర్యాప్తు చేయాలి: కెటిఆర్

- మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ చేసిన ఆరోపణలపై సమగ్రదర్యాప్తు జరపాలి
- యావత్ తెలంగాణ సమాజం తరుపున మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగి క్షమాపణలు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్





## భక్తులతో యాదాద్రి కిటకిట

**తొలి అక్షరం/యాదగిరి గుట్ట,మే 25:** వేసవి సెలవుల నేపథ్యంలో భక్తులతో యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయం కిటకిటలాడుతోంది. ఆదివారం వేకువ జాము నుంచే ఆలయ ఈవో వెంకట్రావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తెలవారు జాము నాలుగు గంటల నుండే దేవాలయంలో మాడ వీధులు, ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.పరిశుభ్రత పనులన్నియు ఉదయము 4.30 గంటల లోపు తప్పని సరిగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీ స్వామి వారి అభిషేకంలో పాల్గొన్న భక్తులతో మాట్లాడి దేవస్థాన వసతి , పలు సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.

## ముగింపు దశకు చేరిన సరస్వతి పుష్కరాలు

**- తరలి వస్తున్న జనం**



**తొలి అక్షరం/భూపాలపల్లి,మే 25:** కాళేశ్వరం త్రివేణి సంగమం అంతర్వాహిని సరస్వతి నది పుష్కరాలు ముగింపు దశకు చేరుకుంది. సోమవారంతో పుష్కర స్నానాలు ముగియనున్నాయి. ఈ రెండు రోజులు సెలవు దినాలు కావడంతో ఆదివారం నలుమూల నుంచి భక్తులు రాక తెల్లవారు జాము నుంచే ప్రారంభమైంది. కనీవిని ఎరగని స్థాయిలో భక్త జనులు కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి భక్తులు అధికంగా వాహనాలు వేసుకుని రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సుమారు 15 కిలో మీటర్ల పొడవున వాహనాలు బారులు తీరాయి.ఎప్పటికప్పుడు పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేస్తున్నప్పటికీ వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు.అధికారికంగా ఇదే తొలిసారి కావడంతో శతాబ్దాలుగా సరస్వతి నదికి పుష్కరాలు జరుపుకునే ఆనవాయితీ కొనసాగుతున్నా ప్రభుత్వం అధికారికంగా ఏర్పాట్లు చేయడం ఇదే తొలిసారి.ఉత్తరాది ఉన్న ప్రయాగరాజ్ వద్ద మాత్రమే పుష్కరాలు నిర్వహించుకునే సాంప్రదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది కాళేశ్వరంలో ప్రారంభించింది. దీంతో దేశంలో రెండో చోట సరస్వతి నది పుష్కరాలు నిర్వహించుకునే సంప్రదాయానికి శ్రీకారం చుట్టినట్టయింది. కాళేశ్వరం సరస్వతి పుష్కరాల్లో పవిత్ర పుష్కర స్నానాలు కోసం దేశం నలుమూలల భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు.పుష్కరాల గురించి విస్తృతంగా ప్రచారం జరగడంతో రోజు రోజుకు భక్తుల సంఖ్య రెట్టింపు అవుతోంది. దీంతో కాళేశ్వరం త్రివేణి సంగమ తీరం అంతా భక్తులతో కిక్కిరిసిపోతోంది. ప్రతి రోజు వేకువ జాము నుండి మొదలు రాత్రి వరకూ కూడా నదీ తీరం జనమయం అవుతోంది. నది తీరంలో సందడిసరస్వతి నదిలో ఓ వైపున కుటుంబ సభ్యులతో కలిసి పుష్కర స్నానాలు చేస్తున్నారు.అలాగే స్నానం త్రివేణి సంగమానికి చీరె సారె సమర్పిస్తున్నారు. సైకత లింగాలు ఏర్పాటు చేసుకుని పూజలు చేస్తున్నారు. పిండ ప్రదానం, పెద్దలకు తర్పణాలు ఇవ్వడంతో వివిధ సంప్రదాయం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పురోహితులు, వేదపండితులు ఈ తంతును నిర్వహిస్తున్నారు. దీంతో ఒక వైపు తర్పణాలు ఇవ్వడానికి భక్తులు, పిండ ప్రదానం చేయడానికి పురుషులు, ఈ కార్యక్రమాలు నిర్వహించడానికి పురోహితులు, అర్చకులు ఇలా నదీ తీరంలో సందడి నెలకొంటోంది.

# అజేయ సైనిక శక్తి, అపార మోడీ యుక్తి

(మొదటి పేజీ తరువాయి)

సుస్పష్టం చేసిందని ఈ తీర్మానంలో తెలిపారు. క్లిష్ట పరిస్థితుల సమయంలో ప్రధాని మోడీ సమర్థవంతంగా వ్యవహరించారని నేతలు కితాబు ఇచ్చారు. ప్రధాని మోడీ ఎప్పుడూ సైనిక బలగాలను వెన్నుతడుతూ వచ్చారు. ఉగ్రవాదంపై పోరులో సైన్యం నిర్ణాయాత్మక చర్యలకు కేంద్రం మద్దతు ఇచ్చింది తరువాతి క్రమంలో చేపట్టిన ఆపరేషన్ సిందూరతో ఉగ్రవాదులకు వారి ప్రేరకులకు , తెరవెనుక మద్దతుదార్లకు ధీటైన చెంపచెళ్లు జవాబు ఇచ్చారని తెలిపారు.ఈ ఒక్కరోజు సమావేశానికి దాదాపుగా 19 మంది ముఖ్యమంత్రులు , ఉప ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డా తమ బిజెపి అధ్యక్ష బాధ్యతలతో తరలివచ్చారు. ముందుగా ఆపరేషన్ సిందూర ప్రస్తావన తరువాతి దశలో పలు జాతీయ రాజకీయ విషయాలు చర్చకు వచ్చాయని బిజెపి వర్గాలు ఆ తరువాత మీడియాకు తెలిపాయి. కులగణన, సుపరిపాలన, మూడో దఫా అధికారంలో మోడీ ప్రభుత్వం ఏడాది పాలన వంటి విషయాలు కూడా అజెండాలో చేరాయి. రాష్ట్రాలలో సుపరిపాలనా విధానాల రూప కల్పన , కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లడం గురించి కూడా చర్చ జరిగింది. పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు. వారి కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు.

# రోహిణి కార్తెలో భారీ వర్షాలు!

(మొదటి పేజీ తరువాయి)

తాకడంతో మరో రెండు, మూడు రోజుల్లో రాష్ట్రానికి విస్తరిస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ నేపథ్యంలో రోహిణి కార్తె ఎండలు లేనట్లేనని నిపుణులు భావిస్తున్నారు. ఈ ఏడాది వేసవికాలం తన సంప్రదాయాన్ని వదిలేసినట్టు కనిపిస్తుంది. వేసవి కాలంలో అడపాదడపా వర్షాలు కురవడం, రోహిణి కార్తెలో ఎండ వేడికి బదులు చల్లటి వాతావరణమే ఇందుకు నిదర్శనంగా ఉంది. కేరళను(ఈ నెల 24వ తేదీ) ఇప్పటికే నైరుతి రుతుపవనాలు తాకాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. వీటి ప్రభావంతో వేడి తగ్గిపోయి వర్షాలు కురవడంతో రైతులు వ్యవసాయ పనులకు శ్రీకారం చుడుతున్నారు.ఇటువంటి అకాల వర్షాల కారణంగా భూసారంలో తేడా వచ్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు గమనిస్తే సాధారణం కంటే ముందుగా వర్షాకాలం ప్రారంభమైంది. ఈ పరిస్థితుల్లో ముందుగా వర్షాలు పడి సరైన సమయంలో వర్షాలు పడకపోతే పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. ఖరీఫ్ పంటను సాగు చేసేవారు వాతావరణంలో మార్పులు ఎలా ఉన్నా వారి జాగ్రత్తల్లో వారు ఉండటం మంచిదని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. మరి రోహిణి కార్తెలో వర్షాలు రైతులకు ఎంత వరకు మేలు చేస్తుందో వేచి చూడాలి.

# తెలంగాణకు బిజెపి ద్రోహం చేస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చారు..కానీ కాళేశ్వరం, పాలమూరు, సీతారామ ప్రాజెక్టులకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వరు అని అడిగారు. పోలవరంకు 80 వేల కోట్ల, బనకచర్లకు 80 వేల కోట్లు.. అంటే లక్షా 60వేల కోట్లు ఎపి ఇచ్చారని, కానీ ఒక్క శాతం అయినా తెలంగాణ ప్రాజెక్టులకు ఇచ్చారా..? అని ప్రశ్నించారు.ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది బిజెపి ఎంపీలు ఉండి ఏం లాభం అని అడిగారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం బిఆర్‌ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుంటే ప్రభుత్వం కళ్లు అప్పగించి చూస్తోందని విమర్శించారు. నీరు జీవనాధారం అని, దేశాల మధ్య నీళ్ల కోసం పోరాటాలు జరిగిన చరిత్ర మనకు తెలుసు అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం కూడా నీళ్ల నుంచే పుట్టిందని, అంతటి ప్రాధాన్యం ఉన్న నీళ్లను కాంగ్రెస్ విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగునీటి అవసరాలు కాపాడటంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. సమైక్య ఆంధ్రలో సీమాంధ్ర నాయకుల వల్ల తెలంగాణకు తీవ్రనష్టం జరిగిందని, స్వరాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల వల్ల తీవ్రనష్టం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల రూపంలో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోందని విమర్శించారు.**కాంగ్రెస్ పాలనలో మళ్లీ జలదోపిడి మొదలైంది...** ఉమ్మడి రాష్ట్రంలో కొనసాగిన జలదోపిడి కాంగ్రెస్ పాలనలో మళ్లీ మొదలైందని హరీష్‌రావు ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకున్నారని చెప్పారు. గోదావరి- బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు తీవ్ర నష్టమని, 200 టిఎంసిల గోదావరి జలాలు తరలించుకుపోయే కుట్ర జరుగుతోందని చెప్పారు. సముద్రంలో కలిసే నీళ్లు తీసుకుపోతే తప్పేందని మాట్లాడుతున్నారని, నదీ పరివాహక ప్రాంతాల్లోని అన్ని రాష్ట్రాలు ఒప్పుకోవాలని చెప్పారు. అపెక్స్ కౌన్సిల్‌లో అనుమతి తీసుకోవాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం గోదావరిపై ప్రాజెక్టులు కడితే ఎందుకు మోకాలు అడ్డుపెట్టారని, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు రద్దు చేయాలని, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వవద్దని ఎపి సిఎం చంద్రబాబు కేంద్రానికి ఎందుకు లేఖలు రాశారని ప్రశ్నించారు. పాలమూరు, భక్తరామదాసు, డిండి ప్రాజెక్టులపై చంద్రబాబు కేంద్రం, గ్రీన్‌ట్రైబ్యునల్, సీడబ్ల్యూసీకి లేఖలు రాశారని, హైకోర్టు, సుప్రీంకోర్టులో కేసులు వేసి మోకాలు అడ్డంపెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు తెచ్చుకుంటే.. చంద్రబాబు 2018లో కేంద్ర జలవనరులకు లేఖ రాశారని, దిండి, పాలమూరు రంగారెడ్డికి అనుమతులు ఇవ్వొద్దని చంద్రబాబు లేఖలు రాశారని అన్నారు. పాలమూరు, కాళేశ్వరం పాత ప్రాజెక్టులేనని, ఉమ్మడి ఎపిలో ప్రారంభించినవేనని గుర్తు చేశారు. కాళేశ్వరం కొత్త ప్రాజెక్టు కాదని, ప్రాణహితకు కొనసాగింపేనని కేంద్రం అనుమతులు ఇచ్చిందని అన్నారు. **గోదావరి బంకచర్లను ఆపాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి...** గోదావరి- బనకచర్ల కొత్త ప్రాజెక్టు నిబంధనలు ఉల్లంఘించి ఆంధ్రప్రదేశ్ నిర్మిస్తోందని హరీష్‌రావు పేర్కొన్నరు. ఇంత జరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్రం జుట్టు తన చేతిలో ఉందని ఎపి సిఎం చంద్రబాబు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. గోదావరి -బనకచర్లకు ఒక్క అనుమతి లేకుండానే ఎపి ముందుకెళ్తోందని, రాత్రికిరాత్రి ప్రాజెక్టుకు రూపకల్పన చేసి టెండర్లు పిలిచి ముందుకెళ్తున్నారని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండుసున్నాపెట్టారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వడం లేదని సిఎం అసెంబ్లీలోనే చెప్పారని గుర్తు చేశారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవ చూపి.. ఎపి నిర్మిస్తున్న గోదావరి బంకచర్లను ఆపాలని, లేకుంటే.. ఢిల్లీలో సిడబ్ల్యూసి కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి.. తక్షణమే అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని, ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ వ్యతిరేకిస్తుందని ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని, వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసులు వేయాలని అన్నారు. **తెలంగాణకు నష్టం జరుగుతుంటే.. సిఎం ఎందుకు మాట్లాడటం లేదు...** తెలంగాణకు నష్టం జరుగుతుంటే.. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని హరీష్ రావు ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించలేదని విమర్శించారు. మౌనంగా ఉండి..సిఎం రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకుంటున్నారని ఆరోపించారు. కెఆర్‌ఎంబి, జిఆర్‌ఎంబి, అనుమతులు లేకుండా.. ఎపి ప్రాజెక్టులు కడుతోందని అన్నారు. నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్ళనన్న ముఖ్యమంత్రి, అందరి కంటే ముందే వెళ్లి ఆ సమావేశంలో కూర్చున్నారని విమర్శించారు.సిఎం బనకచర్ల అడ్డుకుంటారు, నీతి ఆయోగ్ సమావేశంలో మాట్లాడుతారని అనుకున్నామని, కానీ మంత్రి మాట్లాడరు, ముఖ్యమంత్రి మాట్లాడరు అని విమర్శించారు. కాంగ్రెస్, బిజెపి ఎంపీలు పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. కేంద్రమంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు తెలంగాణ ప్రయోజనాలు పట్టవా..? అని నిలదీశారు. కేంద్రం అనుమతిస్తుంటే కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మౌనంగా ఎందుకు ఉంటున్నారని అడిగారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అన్ని పార్టీ నేతలను కిషన్ రెడ్డి ప్రధానమంత్రి వద్దకు తీసుకెళ్ళాలని హరీష్‌రావు అన్నారు.

# ఉగ్రవాదులను లోపలికి చొరబడి కొడుతాం: ఎంపి శశి థరూర్

- **సిందూర్‌పై అమెరికాలో థరూర్ బృందం**

**తొలి అక్షరం/న్యూయార్క్ మే 25:** పాకిస్థాన్ కేంద్రీకృత ఉగ్రవాదంపై ఉపేక్ష ఉండదు. దెబ్బకు గట్టి దెబ్బ బారతదేశ విధానం అని కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి ఇతర చర్యలు, భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై ప్రపంచ దేశాలకు వివరించేందుకు ఎంపీల బృందాలు పర్యటిస్తున్నాయి. ఇందులో భాగంగా థరూర్ నాయకత్వపు బృందం ఆదివారం అమెరికాలో మీడియాతో మాట్లాడింది. పహల్గాం ఉగ్రదాడి తరువాతి క్రమంలో రివాజు మారింది దెబ్బకు దెబ్బ , మరింత గట్టి దెబ్బ తప్పదని భారత్ రుజువు చేసిందని ఈ కీలక ఎంపిల బృందం నేత థరూర్ తెలిపారు.పాక్‌లో కూర్చోవడం, ఇండియాలో ఉగ్రదాడులకు పాల్పడటం, అమాయకులను చంపివేయడం, తమకేమీ కాదని తప్పించుకుందామంటే ఇక కుదరదు. ఉగ్రదాడులకు పాల్పడ్డ వారు ఎక్కడున్నా , వారిని పసిగట్టి , వారిని ఎంచుకుని దెబ్బ తీయడం ఇప్పటి మన పంథా అయిందని థరూర్ తెలిపారు. ఉగ్రవాదం ఎంచుకుని పౌరుల ప్రాణాలతో సయ్యాటకు దిగాలని అనుకుంటే అటువంటి వారు ఇక మూల్యం చెల్లించుకోవాల్సిందే అని థరూర్ తెలిపారు. థరూర్ సారథ్యపు ఎంపిల బృందం అమెరికా సహా బ్రెజిల్, కొలంబియా, బ్రెజిల్, గియనా, పనామా, కొలంబియాలలో పర్యటిస్తుంది. పాకిస్థాన్ ఉగ్ర వైఖరిని ఎండగట్టేందుకు భారతదేశ విశ్వ యత్నాల్లో భాగంగా ఎంపిల బృందాలు ఖరారు అయ్యాయి. న్యూయార్క్‌లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ంఎపిల బృందం కొందరు నిర్ణీత ఎన్ఆర్ఐ ప్రముఖులతో ఇష్టాగోష్టిగా మాట్లాడింది.చర్యకు ప్రతిచర్య కటువుగా ఉంటుందనేది ఇప్పుడు శత్రువుకు తెలిసివచ్చేలా చేశామని థరూర్ తెలిపారు. పాక్‌లో తిష్టవేసుకోవడం , దాడులు సాగించడం , తాము భద్రం అనుకునే వీరికి ఇవి కాలం చెల్లేరోజులే అవుతాయని హెచ్చరించారు. భారత్ ఏ చర్యను ముందుగా ఆరంభించదు. అయితే ఎదుటి పక్షం ఏదైనా చేపడితే ఇందుకు ప్రతిగా సమాధానం గట్టిగానే ఉంటుందని ఆపరేషన్ సిందూర్‌తో తేటతెల్లం అయిందని కాంగ్రెస్ పెద్దల అధికారిక సమ్మతి లేకుండానే కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపిల బృందానికి నాయకత్వం వహిస్తున్న థరూర్ తెలిపారు.పాకిస్థాన్‌లోని



ఉగ్రవాదులకు ఇప్పుడు తొలిసారి సరైన సందేశం వెలువరించడం జరిగిందని తెలిపారు. ఉగ్రవాదులు ఆరంభించారు, దీనికి భారత్ ధీటుగా స్పందించింది. 88 గంటల నిడివి యుద్ధంలో ఏం జరిగిందనేది అందరికీ తెలుసునని చెప్పారు. థరూర్ బృందంలో జెఎంఎం ఎంపి సర్ఫరాజ్ అహ్మద్, టిడిపి నుంచి గంటి హరీష్ గంటి మాధుర్ బాలయోగి, బిజెపికి చెందిన సుశాంక్ మని త్రిపాఠీ, బిజెపికే చెందిన భువనేశ్వర కల్తియా ఇతరులు ఉనానరు. ఈ ఎంపీల బృందం శనివారం ఇక్కడికి వచ్చింది.

# మిస్ ఇంగ్లండ్ మిల్లాకు వేధింపులు... దర్యాప్తు చేయాలి: కెటిఆర్

- **మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ చేసిన ఆరోపణలపై సమగ్రదర్యాప్తు జరపాలి**
- **యావత్ తెలంగాణ సమాజం తరుపున మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగి క్షమాపణలు**
- **బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 25:** తనను వేధించారని మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ చేసిన ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరపాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. మహిళలను గౌరవించి, ఆరాధించే గొప్ప సంస్కృతి కలిగిన తెలంగాణ గడ్డపై మిల్లా మాగీ ఎదుర్కొన్న అనుభవం తనను ఎంతో బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఆడపిల్ల తండ్రిగా, ఏ మహిళకు ఇలాంటి దురదృష్టకర పరిస్థితి రాకూడదని




ఆశించారు. యావత్ తెలంగాణ సమాజం తరుపున మిల్లా మాగీకి హృదయ పూర్వకంగా క్షమాపణ చెబుతున్నట్టు తెలిపారు. ఆమెకు జరిగిన సంఘటన తెలంగాణ స్ఫూర్తిని ప్రతిబింబించదని, అది తెలంగాణ ప్రజల విలువలకు వ్యతిరేకం అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మహిళలకు సమాన అవకాశాలు కల్పించడాన్ని సంప్రదాయంగా భావించే తెలంగాణకు, రాణి రుద్రమ, చిట్యాల ఐలమ్మలే నిత్య స్ఫూర్తి ప్రదాతలు అని వ్యాఖ్యానించారు. మిస్ వరల్డ్ వంటి అంతర్జాతీయ వేదికలపై జరిగే వేధింపులను ఎదిరించి నిలబడాలంటే అసాధారణ ధైర్యం ఉండాలని, మిల్లా మాగీ చూపిన తెగువ అభినందనీయమని అన్నారు. ఈ భయంకర అనుభవం నుండి ఆమె త్వరలోనే కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. మిల్లా మాగి చేసిన ఆరోపణలపై విచారణ జరపకుండా ఆమెనే దోషిగా నిలబెట్టాలనుకుంటున్న ప్రభుత్వ వైఖరిని కెటిఆర్ తీవ్రంగా తప్పుపట్టారు. సమగ్ర దర్యాప్తు జరిగి మిల్లా మాగీని వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.

## భారత రత్న డాక్టరు బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆలోచనలు ప్రపంచానికి ఆదర్శం

● తొర్రూర్ మండల మాజీ జెడ్పీటీసీ బిఆర్ఎస్ నేత మంగళపెల్లి శ్రీనివాస్




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) మే 25:** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం లోని మడిపెల్లి గ్రామంలో అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో భారత రత్న అబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మండల మాజీ జడ్పీటీసీ, దళిత ఉద్యమ నాయకుడు మంగళపల్లి శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఇటీవల దేశంలో దళితుల హక్కుల పైన అనేక కోణాల్లో దాడి జరుగుంతు.ఈ దేశ ములనివాసులుగా చాలా అవమానాల పడుతూ జీవిస్తున్నారు , అనగారిన ప్రజల రక్షణ కోసం రాజ్యాంగంలో అనేక హక్కుల్ని కల్పించారు అంబేడ్కర్ కల్పించారు,దళిత వ్యతిరేకులు విభజించు పాలించు అనే పేరుతో కొత్త కొత్త నాటకాలు ఆడుతున్నారు, దళిత ఉద్యమకారులు, మేధావులు.మేధావులు, చూపిన మార్గంలో నడిచి ముందు తరాలవాటు ఆదర్శంగా ఉండాలి సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ టీసీ చిన్న అంజయ్య,మాజీ కొ ఆప్షన్ ఎస్కె అంకూస్, సీనియర్ నాయకుడు మాచర్ల వెంకన్న, గ్రామ ఇన్చార్జి మెకానిక్ రాజు ,గ్రామ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తొర్రూర్ పెద్దచేరువులో మినీ ట్యాంక్ బ్యాండ్ అభివృద్ధి పనులను పరిశీలించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) మే 25:** తొర్రూర్ పట్టణంలోని ప్రముఖ జలాశయమైన పెద్దచేరువులో జరుగుతున్న మినీ ట్యాంక్ బ్యాండ్ అభివృద్ధి పనులను ఆదివారం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారితో పాటు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతి నిధులు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చెరువు పరిసర ప్రాంతాల్లో నడుచుకుంటూ పనులను వివరంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే, కాంట్రాక్టర్లతో నిర్మాణ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడు తూ. పెద్దచేరువు మినీ ట్యాంక్ బ్యాండ్ పునరుద్ధరణ పనులు పూర్తయ్యాక తొర్రూర్ పట్టణానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. ప్రధానంగా భూగర్భ జలాల మట్టానికి ఇది ఎంతో దోహదం చేస్తుంది. వర్షాకాలంలో వచ్చే వరద నీటిని నిల్వ చేసేందుకు ఈ ట్యాంక్ బ్యాండ్ ముఖ్య భూమిక పోషిస్తుంది' అని తెలిపారు..ఈ ప్రాజెక్టు పూర్తయితే చెరువు పరిసర గ్రామాలకు సాగునీటి వనరులు పెరగనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. అంతేగాక, మానవ జీవనానికి అవసరమైన నీటి నిల్వలకూ ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల పునరుద్ధరణ జరుగుతోందని, వాటి వల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి రైతులు ఎంతో లాభపడుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇటీవలకాలంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలాలు నానాటికీ క్షీణిస్తున్నాయి. అటువంటి సమయంలో ప్రతి నీటి వనరును సద్వినియోగం చేసుకోవడం అవసరం. ఈ మినీ ట్యాంక్ బ్యాండ్ ద్వారా గ్రామస్తులకు, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరనుంది, అని వారు వివరించారు. పనుల నాణ్యతపై అధికారులను, కాట్రాకటర్లతో ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే ఆరా తీస్తున్నారు, ప్రజల పన్నుల ద్వారా వచ్చి ఖర్చవుతున్న డబ్బును అప్రయోజకంగా వాడకూడదని, ప్రతి రూపాయి విలువదాయకంగా వినియోగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలన్న దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను వారు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని, చెరువుల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక ప్రగతి సాధ్యమవుతు ందని పేర్కొన్నారు.చివరిగా, స్థానిక ప్రజలు ఎమ్మెల్యే ని కలుసుకుని అభినందనలు తెలిపారు. తొర్రూ ర్కి నీటి సమస్యను పరిష్కరించేలా ముందడుగు వేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు

## నూతన వధవరులను ఆశీర్వదించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**తొలి అక్షరం/రామన్నపేట మే 25:**రామన్నపేట మండల సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి తోడల్లుడి కుమారుడి రిసెప్షన్ లో నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షులు కునూరు ముత్తన్న గౌడ్ రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు బొక్క మాధవరెడ్డి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ మాజీ ఎంపీటీసీపున్న వెంకటేశం గ్రామ శాఖ అధ్యక్షులు బండ. శ్రీనివాస్ రెడ్డికర్ర శ్రీను బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు



## మడిపెల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) మే 25:** తొర్రూర్ మండలం మడిపెల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఘన కార్యక్రమంలో భారత రాజ్యాంగ శిల్పి,మహా నాయకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆవిష్కరించారు.వారితో పాటు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇంచార్జ ఝాన్సి రాజేందర్ రెడ్డి గ్రామ ప్రజలు, యువత, నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితాన్ని, సిద్ధాంతాలను మనం స్మరించుకునే సందర్భం ఇది. ఆయన అణగారిన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో కీలక పాత్ర పోషించారు. రాజ్యాంగ రూపకర్తగా ఆయన అందించిన విలువల బాటలోనే మనం నడవాలి, అని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపించిన దారిలో నడిచినప్పుడే సమాజంలో నిజమైన సమానత్వం, సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అన్నారు.ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఉండేలా చేయడం ద్వారా యువతలో చైతన్యం పెరుగుతుంది. ఆయన ఆశయాలను తెలుసుకునేలా మారుతుంది. ఇది కేవలం ఒక విగ్రహ ఆవిష్కరణ కాదు – ఇది భావజాలానికి, సమానత్వం కోసం జరిగిన పోరాటానికి గౌరవం అర్పించిన ఘనకార్యం, అని యశస్విని రెడ్డి వివరించారు. అంబేద్కర్ ఆశయాలను నేటి యువతలో నాటేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.. కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మడిపెల్లి గ్రామానికి గర్వకారణం. ఆయన జీవితాన్నే ఒక ఉద్యమంగా మలచిన గొప్ప నాయకుడు. నేడు మనం అనుభవిస్తున్న హక్కులు, అవకాశం – ఇవన్నీ ఆయన బలమైన చట్టాల ఫలితం, అని అన్నారు.ప్రభుత్వ పథకాలను అందరికీ సమానంగా అందించాలన్నదే మా లక్ష్యం. అంబేద్కర్ చూపిన మార్గం అనుసరిస్తేనే సామాజిక న్యాయం సాధ్యమవుతుంది. మహిళలు, దళితులు, అణగారిన వర్గాలు అన్ని రంగాలలో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ఇందుకు మార్గదర్శిగా అంబేద్కర్ జీవితం నిలుస్తుంది, అని ఝాన్సి రాజేందర్ రెడ్డి తెలిపారు..విగ్రహ ఆవిష్కరణ అనంతరం గ్రామస్థులు పెద్దఎత్తున ఎర్రజెండాలు, డప్పులు, కలశాలతో ఎమ్మెల్యేలను స్వాగతించి, సందడి చేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గ్రామ యువతను, నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు ,పాల్గొన్నారు

## మడిపెల్లిలో భక్తిశ్రద్ధలతో బొడ్రాయి బోనాల ఉత్సవం

● ప్రత్యేక ఆకర్షణగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) మే 25:** తొర్రూర్ మండలం మడిపెల్లి గ్రామంలో ఆదివారం బొడ్రాయి, బోనాల పండుగను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి తమవంతు కృషి ఉంటుందని హామీ ఇచ్చారు. పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి కూడా ఈ వేడుకల్లో పాల్గొని మహిళలతో మాట్లాడారు.బోనాల సందర్భంగా గ్రామ యువత, మహిళలు సంప్రదాయ వేషధారణలో బోనాలు ఎత్తి ఊరేగింపు నిర్వహించారు. డప్పుల మేళం, జానపద కళలతో గ్రామమంతా ఉత్సాహంగా మారిపోయింది. పాటలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, యువత, మహిళలు పాల్గొని పండుగను విజయ వంతంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఆనందోత్సవ వాతావరణం నెలకొంది

## కన్నెకంటి వెంకటేశ్వరాచారిని (లీడర్స్ అవార్డు)తో ఘనంగా సన్మానించిన రాష్ట్ర విశ్వకర్మ నాలెడ్జి సెంటర్



**తొలి అక్షరం/రామన్నపేట మే 25:** అనతి కాలములోనే స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో రాజకీయాలలో విశ్వకర్మల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో నాయకత్వ లక్షణాలు కలిగిన విశ్వకర్మలని గుర్తించి హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోనీ సన్మాన కార్యక్రమంలో విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాధుల పుష్పగిరి చారి ఇప్పటికీ 14 రాష్ట్రాలలో 410 మందిని విశ్వకర్మ లీడర్స్ ని గుర్తించి అందులో మన రామన్నపేటకు చెందిన విశ్వకర్మ ముద్దుబిడ్డ బ్రహ్మశ్రీ కన్నెకంటి వెంకటేశ్వరాచారిని సెలక్షన్ చేసి ప్రస్తుత ఏసిపి కిరణ్ కుమార్ చారి హైదరాబాదు తో మెమొంటో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా కన్నెకంటి వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు అన్ని రంగాలలో విశ్వకర్మలు ముందుండాలని రాబోవు స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామం నుండి విశ్వకర్మల ప్రాతినిధ్యం ఉండాలని విశ్వకర్మ కార్పొరేషన్ సాధించుకోవాలని కోరారు



## పూర్వ విద్యార్థుల 20 ఏళ్ల ఆత్మీయ కలయిక

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) మే 25:** ఒకే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు రెండు దశాబ్దాల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. తొర్రూరులో సాహితి హైస్కూల్ లో చదువుకున్న 2005 – 2006 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం తొర్రూరు లోని స్థానిక సెయింట్ సావియో స్కూల్స్ లో కలుసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకోవాలన్న ఆలోచనలతో గత 15 రోజుల నుంచే పూర్వ విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకుని సమ్మేళనం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధించిన ఆనాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరికి ఒకరు ఎవరు వేసుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం వివిధ హెూదాల్లో ఉన్నటువంటి వారు తోటి స్నేహితులకు మంచి చెడు అన్నిట్లో ముందంజలో ఉండేలా స్నేహభావాన్ని చాటాలని నిర్ణయించుకున్నారు.

## రైతు భరోసా ఎన్ని ఎకరాల వరకు ఇస్తారో స్పష్టం చేయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 25:** రైతు భరోసా పథకం ఎన్ని ఎకరాల రైతులకు ఇస్తారో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేయాల్సిన అవసరం ఉన్నదని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి డిమాండ్ చేశారు. సిపిఐ మరిపెడ మండల ఐదవ మహాసభ ఒంటికొమ్ము లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అరుణ పతాకాన్ని ఎగరవేయగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయ సారథి మాట్లాడుతూ రబి సీజన్ అయిపోయి ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్న ఇప్పటికీ నాలుగు ఎకరాల లోపు రైతాంగానికి రైతు భరోసా అందించారని మిగతా రైతుల పరిస్థితి ఏంటో, ఎన్ని ఎకరాల వరకు ఇస్తారో స్పష్టమైన విధానాన్ని ప్రకటించటక పోవడంతో రైతుల్లో గందరగోళ పరిస్థితి ఏర్పడ్డదని అన్నారు. కొత్త రేషన్ కార్డ్స్ జారీ ప్రక్రియ, అర్హత గల వృద్ధులు ,వితంతువులు, వికలాంగులకు కొత్తగా పెన్షన్ లు అందించాలని, ఇందిరమ్మ ఇళ్లలో ఉన్న గందరగోళాన్ని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల కార్యదర్శిగా మారగాని బాలకృష్ణను, సహాయ కార్యదర్శిగా అబ్దుల్ రషీద్ ను మరో ఏడుగురితో నూతన మండల సమితిని మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కరణం రాజన్న, మల్లెపాక యాకన్న,పగిళ్ళఅంజయ్య అక్కినపల్లి రాములు, పాక వెంకన్న, తిప్పర్తి సైదులు, పానుబోతు వెంకన్న, మధు, లింగయ్య, రేగ నరసయ్య, గంట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రసంగాన్ని వీక్షిస్తున్న బిజెపి నాయకులు

**తొలి అక్షరం/రామన్నపేట మే 25:** రామన్నపేట మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి అధ్యక్షతన 122వ మనకి ప్రోగ్రాం 41 బూతులు వీక్షించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ నకిరేకల్ అసెంబ్లీ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య అలాగే స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య బిజెపి సీనియర్ నాయకులు బోడిగే లక్ష్మణ్ మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ అంజన్ కుమార్ బెల్లి లింగస్వామి సింగ్ శంకర్ రెడ్డి డాకోజ్ నాగరాజ్ ఏ నొత్తుల సురేష్ తదితరులు పాల్గొన్నారు







# గోదా రంగనాయక స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి

**- బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్**

**తొలి అక్షరం/ఫరూఖ్ నగర్, మే 25:** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలోని శ్రీ గోదా రంగనాయక స్వామి దేవాలయంలో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ యువ నాయకులు వై. రవీందర్ యాదవ్... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలపై స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి తనవంతుగా సహాయ సహకారాలు అందించటానికి ముందు ఉంటానని అన్నారు. ఆనంతరం ఆలయ అర్చకులు కేశవచారి రవీందర్ యాదవ్ కి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. వారి వెంట మాజీ జడ్పీ వైస్ చైర్మన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, స్థానిక నాయకులు బుగ్గకృష్ణ, రాము, బాలరాజ్, శ్రీను, గురు, నరేష్, అశోక్, నవీన్, కిరణ్ తదితరులు ఉన్నారు.

# కాజిపేట్ ట్రాఫిక్ సిఐ బాధ్యతలు స్వీకరించిన పి.వెంకన్న




**తొలి అక్షరం/కాజిపేట్ మే 26:** కాజిపేట్ ట్రాఫిక్ సి.ఐ గా AHTU నుండి పి. వెంకన్న బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం కాజిపేట్ లో ట్రాఫిక్ సి.ఐ ఉన్న నాగబాబు ను భద్రాద్రి కొత్తగూడెం మణుగూరు కు బదిలీ చేశారు.

# నేడు లైసెన్స్‌డ్ సర్వేయర్లుకు శిక్షణ కార్యక్రమం

**- ఏడి ఎస్ఎల్ఆర్ ఏ.నరసింహమూర్తి..**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 25:** సోమవారం జిల్లాలోని లైసెన్స్ డ్ సర్వేయర్లుకు శిక్షణ కార్యక్రమం అనంతరం రోడ్డు లోని తెలంగాణ మోడల్ స్కూల్లో నిర్వహించనున్నట్లు ఆదివారం ఒక్క ప్రకటనలో తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం-2025, ను పక్కగా అమలు చేయడానికి ఇప్పటికే ఎంపికైన జిల్లాలోని ( 390 ) గుర్తింపు పొందిన సర్వేయర్లు నుండి మొదటి విడతగా (203) మందికి ఈ నెల 26 నుండి జూలై 26, వరకు (50) రోజులు ఉదయం,9 నుండి సాయంత్రం 5 వరకు తరగతులు, మధ్యాహ్నం క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహించి వారికి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎంపికైన సర్వేయార్లు ఈ శిక్షణలో పాల్గొనవలసిందిగా కోరారు.



# రక్తదానం చేద్దాం.. ప్రాణదాతలుగా నిలుపుదాం

**● 4కె ఫిట్నెస్ క్లబ్ నిర్వాహకులు ఆషన్న మధుకర్ రెడ్డి**




**తొలి అక్షరం/షాద్ నగర్, మే 25:** రక్తం కొరత కారణంగా ఎన్నో అమూల్యమైన ప్రాణాలు అర్ధాంతరంగా నశిస్తున్న పరిస్థితి చూస్తుంటే మనసు కలిచివేస్తోంది. అద్దం కొడతతో కీలక సమయాల్లో రక్తం అందక ఎందరో రోగులు బాధపడుతున్నారు. అలాంటి విషాద ఘటనలకు చెక్ పెట్టేందుకు, శాద్నగర్‌లోని 4కె ఫిట్నెస్ నిర్వాహకుడు మధుకర్ రెడ్డి ముందుకొచ్చారు.రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు ఆశన్న భుజంగారెడ్డి ఆధ్వర్యంలో, మెగా రక్తదాన శిబిరాన్ని శాద్నగర్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యువత, ఫిట్నెస్ ప్రియులు, సామాజిక కార్యకర్తలు విస్తృతంగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ....రక్తదానం ద్వారా మనం ఒక ప్రాణాన్ని కాపాడగలుగుతాం. ప్రతి వ్యక్తి ఏడాదిలో కనీసం ఒక్కసారి రక్తం దానం చేయగలిగితే, రాష్ట్రంలో రక్త కొరత సమస్యకి స్థిర పరిష్కారం లభించవచ్చని పేర్కొన్నారు.ఈ శిబిరాన్ని చూసి పలువురు యువత ప్రేరణ పొందారని, 4కె ఫిట్నెస్ వంటి ఫిట్‌నెస్ సెంటర్లు ఇటువంటి సామాజిక బాధ్యత గల కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని యువ నేత లక్ష్మణ్ కుమార్ ప్రశంసించారు.మంచి ఆరోగ్యం కంటే గొప్ప సేవ ప్రాణదానం లేదు.రక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన ప్రతి ఒక్కరూ నిజమైన హీరోలే, అని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన యూనిట్లు తలసీమియా, రోడ్డు ప్రమాద బాధితులు, అత్యవసర శస్త్రచికిత్సలలో ఉన్న రోగులకు అందించనున్నారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనవారు రఘువీర్ రెడ్డి ముక్తేశ్వర వంశీ గౌడ్ వేణు గోపాల్ కోట భరత్ హాజిపల్లి నవీన్ కుర్వగడ్డ భాను మదుసుదన్ రేడ్డి ఉదయ్ గని పి కె పి సాయి అజ్మీర్ రఫీక్ సాత్విక్ సురేష్ చరణ్ కృష్ణ మోహన్ సతీష్ తదితరులు పాల్గొనారు.

# కొమ్మవరపు కృష్ణయ్యకు బాల సాహిత్య అవార్డు



**తొలి అక్షరం/దంతాలపల్లి మే 25:** ఆదివారం రోజు తెలంగాణ సారస్వత పరిషత్తు హైదరాబాద్ లో ఎనభై రెండవ స్థాపన దినోత్సవం సందర్భంగా శాంతా వసంతా ట్రస్ట్ సౌజన్యంతో డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరం తెలంగాణ సరస్వత పరిషత్తు ప్రాంగణం లో అంగరంగ వైభోగంగా నిర్వహించిన కార్యక్రమం లో ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన,పద్మభూషణ్ డా. కె. ఐ. వరప్రసాద రెడ్డిముఖ్య అతిధిగా, ఈ సందర్భంగా బాలసాహిత్య వికాసం కోసం విశిష్ట సేవలందిస్తున్న బాలసాహితీ వేత్త ఖమ్మం జిల్లా నివాసి, మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండలం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్ల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్యకు బాలసాహిత్య అవార్డును డాక్టర్ కె. ఐ. వరప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం సత్కారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ముందు తరం సాహితీ వేత్తలను తయారు చేయడానికి పిల్లలచే కథలు, కవిత్వాలు, పద్యాలు రాయించుడం జరుగుతుందని, తద్వారా పిల్లల్లో దాగి వున్నా సృజనను వెలికి తీసి వారిచే పుస్తకాలు రాయించడం జరిగిందని, అనేక సాహితీ సంస్థలు నిర్వహించిన పోటీలలో నగదు బహుమతులు పొందడం జరిగిందని అన్నారు.

# పోస్టర్ ఆవిష్కరణతో కిక్ స్టార్ట్

**● బ్లాక్‌బస్టర్ రజతోత్సవం కోసం పోస్టర్ ఆవిష్కరణతో కిక్ స్టార్ట్: టియుడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షులు లెనిన్**




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 25:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్లో మధ్యాహ్నం 12 గంటలకు తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) 25 వసంతాల రజతోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీయూడబ్ల్యూజే, హెచ్143 రాష్ట్ర ఉపాధ్యక్షులు లెనిన్ తమ ప్రసంగంతో జర్నలిస్టులలో గన్‌షాట్ స్ఫూర్తి నింపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై, తమ ఐక్యతను చాటిచెప్పిన యూనియన్ మిత్రులు మే 31న హైదరాబాద్‌లోని జలవిహార్‌లో జరగనున్న అసలు రజతోత్సవ వేడుకలకు ఇది ట్రైలర్ మాత్రమేనని, అసలు వేడుకను బ్లాక్‌బస్టర్ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ విజయానికి కృషిచేసిన జిల్లా కన్వీనర్, టీయూడబ్ల్యూజే, హెచ్143 మద్దినేని గుట్టయ్య, గాడేపల్లి శేఖర్, పల్లె శ్రీనివాస్‌లను లెనిన్ అభినందించారు. జర్నలిస్టులంతా ఒకే త్రాటిపై నడిచి, రజతోత్సవ విజయానికి బలమైన పునాది వేశారని 'వారెవ్వా' అంటూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య, కో కన్వీనర్స్ గాడేపల్లి శేఖర్, పల్లె శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు హనుమండ్ల రామకృష్ణ రెడ్డి,ఉపాధ్యక్షులు, కిరణ్, అంంబటి వెంకన్న, రాసురి లక్ష్మణ్, జనరల్ సెక్రటరీ నల్లకుంట్ల కరుణాకర్, కోశాధికారి తప్పేట్ల రాజు, సహాయ కార్య దర్శి గుంటి శ్రీధర్,తోకల రామచంద్రు, కమిటీ సభ్యులు నవీన్, సీతారాం, యాకుబ్ పాషా, సీనియర్ పత్రికేయులు గౌస్ పాషా బానోత్ చందు, పసుపులేటి వెంకటేశ్వర్లు, దేవేంద్ర చారి, ఇండ్ల మహేష్, మాదాసు మహేష్, లావుడియా మనోహర్ చౌహాన్ మరియు సోషల్ మీడియా ఇన్చార్జి తేజావత్ శ్రీను లు పాల్గొన్నారు.




# అర్హులైన నిరుపేదలందరికి కాంగ్రెస్ ప్రభుత్వం అండ

**● రాయికల్ గ్రామలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రారంభం**

**● లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 25:** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలంలోని రాయికల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం మాజీ ఎంపిటిసి అరుణ వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య ,రాయికల్ శ్రీనివాస్ భూమి పూజ చేశారు.అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల సొంతింటి కల నేరవేర్చేందుకు ప్రజా ప్రభుత్వం ఇళు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందని రాయికల్ గ్రామంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాయికల్ శ్రీనివాస్ తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాయికల్ గ్రామానికి ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కూడా ఇవ్వకుండా పేద ప్రజలకు అన్యాయం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇందిరమ్మ రాజ్యంలో పేదల కలలు సాకారం అవుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారి కృషితో మొదటి విడతలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేశారని ఇంకా అనేక విడతల ద్వారా ఇండ్లు లేని పేదలకు ఇండ్లు మంజూరు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్వేత, కారోబర్ యాదయ్య, ఇందిరమ్మ కమిటీ మెంబర్ యశోదమ్మ, ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఎర్రోళ్ల యాదయ్య, శేఖర్ రెడ్డి, పాండు గౌడ్,డి జె వేణు,డి జె శ్రీకాంత్, బాలు, నితిన్ యాదవ్, మండల ఎస్సీ సెల్ సెక్రెటరీ బ్యాగరి యాదయ్య, ప్రశాంత్, సందీప్, చాకలి సత్యం, రోహిత్ యాదవ్, నక్కల వినయ్ గౌడ్, రామకృష్ణ, విఠ్యాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభం

**● సతీ సమేతంగా నూతన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఇల్లందు శాసనసభ్యులుకోరం కనకయ్య...**





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 25:** బయ్యారం మండలం గంధంపల్లి-కొత్తపేట గ్రామంలో సమ్మక్క-సారలమ్మ గుడి ప్రాంగణంలో ఆదివారం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సతీసమేతంగా హాజరై నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం గుడి పూజారి ఇమ్మడి సురేష్ స్వామి ప్రత్యేక పూజలు చేసి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య-లక్ష్మీ దంపతులకు నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు.అనంతరం సింగారం-2 కాలనీలో జరుతున్న గ్రామ దేవత సవర్ లచ్చమ్మ పండుగకు హాజరై దేవతను దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా కాలనీవాసులు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య , బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి శాల్వాతో ఘనంగా సన్మానించారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జూలకంటి సీతారాంరెడ్డి, చెరుకుపల్లి నాగమణి నరసయ్య, వేల్పుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గోపాల్, మాజీ వార్డు మెంబర్ చల్లా సురేష్,కారుబోతుల రామ్మూర్తి, కొలిపాక రవి, బానోతు రాజు, ఉదయ్, భద్రయ్య ధనసరి, పసుపులేటి సతీష్, ఉన్నా రామయ్య, నిమ్మగడ్డ శివ, సతీష్, పుల్లూరి బాలరాజు, మాతంగి ఉపేందర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమం






**తొలి అక్షరం/రామన్నపేట, మే 25:** రామన్నపేట మండలం ముని పంపులో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమం జరుపుకోవడం జరిగింది తొలిపునూరి చంద్రశేఖర్ గౌడ్ అధ్యక్షతన సభ నడవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ మధు యాష్ కి గౌడ్ విగ్రదాత తండు సైదులు గౌడ్ ఎక్స్ జెడ్పిటిసి తిప్పర్తి చంద్రం ఫౌండేషన్ చైర్మన్ మరియు తెలంగాణ ఉద్యమ నాయకుడు చెరుకు సుధాకర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్ కల్లుగీత కార్మిక రాష్ట్ర సంఘం అధ్యక్షులు మేకపోతుల రమణ గౌడ్ కల్లుగీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి పబ్బు వీరస్వామి గౌడ్ కల్లుగీత కార్మిక జిల్లా కార్యదర్శి జయ రాములు గౌడ్ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి దుర్గయ్య గౌడ్ ఉపాధ్యక్షుడు కునూర్ అంజయ్య గౌడ్ కమిటీ సభ్యులు సద్దల సత్తయ్య గౌడ్ మామిళ్ల అశోక్ గౌడ్ కూనూరు రవికుమార్ గౌడ్ తాళ్లపల్లి జితేందర్ గౌడ్ కూనూరు శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కారణని ఉద్దేశించి మాజీ ఎంపీ మధుయాష్ గౌడ్ విగ్రహ దాత తండు సైదులు గౌడ్ మాట్లాడుతూ మొగలులా అరాచకాలని నిజాం నవాబ్ దౌర్జన్యాల ఎదిరించి గోల్కొండ కోటపై బహుజనల జెండా ఎగరవేసిన గొప్ప వీరుడు మన సర్వాయి పాపన్న కొనియాడారు

# శాంతి చర్చలు ఎన్ కౌంటర్లు?

**తొలి అక్షరం/రామన్నపేట మే 25:** మావోయిస్టుల నిర్మూలనలో భాగంగా 2024 జనవరిలో ఆపరేషన్' కగార్ ను కేంద్ర ప్రభుత్వం చేపట్టి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో వేలాది సాయిద బలగాలను మోహరించి వేలాదిమంది మావోయిస్టులను ఎన్కౌంటర్ లు చేసిన సంఘటన కొన్ని రోజులుగా నిత్యకృత్యమైతుంది ప్రస్తుతం. ఉన్న ఊరుని కన్నవారిని వదిలిపెట్టి ఏమీ లేనోళ్ల కోసం, అణగారిన, ఆదివాసి ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని సమానత్వ హక్కులు సాధించాలని అంతరాళ్లు లేని సమాజాన్ని ఆర్థిక సమానత్వాన్ని సాధించాలని దశాబ్దాలుగా ఆకలిని నిద్రను వదిలేసి రాజీలేని పోరాటాలు చేస్తున్నటువంటి మావోయిస్టులు ఆనాటి నుండి నేటి వరకు దొరల భూములు ఎన్ని పంచినా ఒక్క సెంటు భూము వీళ్ళు అడగలే, చెరువుకుంటలేని పోసినా ఒక్క చేను కంకి వీళ్ళు ముట్టలే, ఆకలి ద ప్పులు మరిచి అడివిలో అన్నలై తిరుగుతూ తుపాకితో రాజ్యం సాధిస్తామని ఉద్యమాలు మొదలు పెట్టినారు ప్రజా ఉద్యమాల కోసం బలిదానాలు ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వాఏం ఆపరేషన్ కగార్ పేరిట వేలాదిమంది ఉద్యమకారులను ఎన్కౌంటర్ చేసింది. దీంతో మావోయిస్టులు ఈ ఏడాది మార్చి 28న శాంతి చర్చల ప్రతిపాదన చేశారు. కానీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ, చతిస్గడ్ సరిహద్దులో భారీ ఎత్తున బ్లాక్ ఫారెస్ట్ ఆపరేషన్ చేపట్టి క్రమంగా చత్తీస్గడ్ ,జార?ండ్ రాష్ట్రాలలో ఎన్కౌంటర్లు మొదలుకొని తాజాగా సుప్రీం కమాండర్ నంబాల కేశవరావు తో పాటు 27 మందిని ఒకే రోజు బుటాక పు ఎన్కౌంటర్లు చేసి ఇది ఏదో గొప్పగా విజయం సాధించినట్లు కేంద్ర ప్రభుత్వ పెద్దలు సంబరపడుతున్నారు. కానీ దీని వెనుక శాస్త్రీయమైన ,సహేతుకమైన కుట్రలు కుతంత్రాలు దాగున్నాయి అనేది యదార్థం. కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తున్న కేంద్ర ప్రభుత్వం పచ్చని అడవి ప్రాంతంలో మధ్య భారత దేశంలో ముఖ్యంగా అటవీ ప్రాంతంలో యురేనియం నిక్షేపాల కోసం నక్సలిజామ్ న్ని అంతం చేస్తున్న ది అనేది మేధావుల వాదన వాస్తవం. అంతేకాకుండా వ్యాపారస్తులకు ఇబ్బందులు కాకుండా పేద వర్గాలు దోచుకునేటువంటి శక్తులకు నక్సలైట్లు అడ్డం కాకూడదనే ఉద్దేశంతో మావోయిజాన్ని అంతం చేయాలని కేంద్రం పంతం పట్టింది. కానీ ఈ సమాజంలో ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందనేది ఎంత యదార్థమో సమాంతరంగా నక్సలిజం కూడా ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తూ వారి కోసమే పనిచేస్తున్న అనేది సత్యం. ఎందుకంటే నక్సలిజం ప్రభావం ఉన్న రోజుల్లో గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించాలంటే భయపడేవారు, సారా కొట్టులు వైన్సులు నిర్వహించే వారు కూడా భయపడేవారు. అంతేకాకుండా నది తీరాల్లో వాగుల్లో అక్రమ ఇసుక వ్యాపారం చేసేవారు కూడా చేయాలని ఆలోచన వచ్చిన భయపడేవారు. కానీ నేడు ఎక్కడ చూసినా అక్రమ ఇసుక దందా, ప్రతి గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ యువత పెడదారిన పడుతూ, పదుల వయసులోనే అనారోగ్యం పారిన పడుతూ చనిపోతున్నారు. సమాజంలో మంచి తో పాటు చెడు కూడా విస్తరిస్తుంది పోలీసుల కంటే నక్సలైట్లకే నాయకులు తప్పులు చేసేవారు వ్యాపారస్తులు భయము బాధ్యతగా వ్యవహరిస్తారు. విద్య ద్వారానే చైతన్య వస్తుందని గ్రామ గ్రామానికి బడులు ఏర్పాటు చేయాలని ఉద్యమించిన వారు కూడా మావోయిస్టులే, ఉద్యోగస్తులు కూడా బాధ్యతగా వారి విధులు నిర్వహించేవారు అవినీతి అక్రమాలు చేయాలంటే భయపడేవారు. భారత రాజ్యాంగం ప్రకారం కూడా ఎవరైనా ఆత్మ రక్షణకు తప్ప చంపే అధికారం ఎవరికి లేదు. అది ప్రభుత్వాన్ని గాని, మావోయిస్టుల గానీ ఇటు వర్గాలకు వర్తిస్తుంది. చర్చలకు సిద్ధమైన మావోయిస్టు ప్రతినిధులను వెంటనే ప్రభుత్వం పిలుచుకొని శాంతి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకొని సమాజంలో నెలకొన్న అసాధారణ పరిస్థితిలను, బూటకపు ఎన్కౌంటర్లను వెంటనే నిలిపివేయాలని యావత్ పౌర సమాజం డిమాండ్ చేస్తుంది. దేశంపై దాడి చేసిన ఉగ్రవాదులకు సైతం పాకిస్తాన్ ను సైతం భయభ్రాంతులకు గురిచేసి, వెంటనే యుద్ధాన్ని నిలిపివేసినటువంటి కేంద్ర ప్రభుత్వ పెద్దలు మావోయిస్టుల పట్ల కూడా ప్రగాఢ సానుభూతిని చూపిస్తూ సమస్యను పరిష్కరించాలని వ్యక్తులను అంతమొందిస్తే ఒరిగేది ఏముండదు. ఒక ఉద్యమకారుడు చనిపోతే ఒక 100 మంది ఉద్యమకారులు




ఆవిర్భవిస్తారు పుట్టుకొస్తారనేది రాజకీయ నాయకులకు తెలియా న విషయం కాదు. మావోయిజం అజే యమైనది. ప్రజలే శాశ్వతమైన వారు ప్రభుత్వాలు సిద్ధాంతాలు పార్టీ విధానాలు రాజకీయ పార్టీల అధికార మార్పిడి మాత్రమే కాలానుగుణంగా మారుతుంటాయి . ఎన్కౌంటర్లు ఆపరేషన్ క గా ర్ పై సమగ్రమైన న్యాయవిచరణ కూడా జరిపించాలి. ఈ సిద్ధాంతం పరమైన రణంలో పేద ,మధ్యతరగతి వర్గాల చెందిన ఉద్యమకారులు, వారితో పోరాడి చనిపోతున్న పోలీసు, బలగాలు మిత్రులకు జోహార్లు అర్పిస్తూ కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ కగారును నిలిపివేస్తూ అమాయకులైన ఆదివాసులను చైతన్యపరిచి ఈ నరమేధానికి ముగింపు పలకాలని కోరుకుందాం.

– విశ్లేషణ: కునురు .శ్రీనివాస్ గౌడ్

## దుప్పల్లి మాజీ ఎంపిటీసీ పల్సం ప్రవంతి - వెంకన్న గౌడ్ల కుమారుడు కుమార్తెల నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమం

- హాజరైన ఎమ్మార్పియస్ రాష్ట నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ
- తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి యు డబ్ల్యూ జే ) మండల అధ్యక్షులు ఎలిమినేటి నగేష్‌లు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే25:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం దుప్పల్లి గ్రామ మాజీ ఎంపిటీసి పల్సం ప్రవంతి - వెంకన్న గౌడ్ ల కుమారుడు చి,, శ్రీమాన్ మరియు కుమార్తె చి,,మాన్యశ్రీల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం ఆత్మకూరు(ఎం)మండలం పలెర్ల స్టేజ్ వద్దగల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహ్మా స్వామి ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ మండల అధ్యక్షులు ఎలిమినేటి నగేష్ లు హాజరై పాల్గొని చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది.

## న్యూ బాలాజీ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్ ప్రారంభం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే25:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ముద్దాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ బాలాజీ ఆగ్రో రైస్ ఇండస్ట్రీస్ మిల్లును ఆదివారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. వారికి మి ల్లు యజమాని నల్ల వెంకట్ నర్సింహారెడ్డి లలిత దంపతులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మిల్ టెక్ సంస్థ వారిచే అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ రైస్ మిల్లును ఏర్పాటు చేయడం జరిగిందని రైతుల యొక్క సౌకర్యం ఈ నూతన ఆటోమేటిక్ పాడి డ్రైయింగ్ ప్లాంట్ ను ఏర్పాటు చేసినందుకు మిల్ టెక్ సంస్థ వారికి అలాగే మిల్లు యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మిల్ టెక్ సంస్థ ఇడి అండ్ సీఈవో రాజన్ అగర్వాల్, సీనియర్ డిజిఎం రమణ, జిఎం హేమ చంద్ర, రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో తీరిన సొంత ఇంటి కల

- ఫరూక్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి
- లింగారెడ్డి గూడ గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపన



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 25:** ఇందిరమ్మ రాజ్యం వచ్చాక గ్రామాల్లో పేదల సొంత ఇంటి కలలు నెరవేరుతున్నాయని ఫరూక్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మండలంలోని లింగారెడ్డిగూడెం గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహాల మంజూరుతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు ప్రభుత్వ ప్రోసిడింగులను అందజేశారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల కలలు సాకారం అవుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో మొదటి విడతలు అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేశామని ఇంకా అనేక విడతల ద్వారా ఇండ్లు లేని పేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫరూక్నగర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి అర్జున్. వట్టెల మాధవి, ఎర్రోళ్ల సునీత, రంగంపల్లి సురేష్ గౌడ్, హరికృష్ణ యాదవ్, కొనింటి సాయికుమార్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు. రంగంపల్లి రమేష్ గౌడ్, మాజీ డిప్యూటీ సర్పంచ్ వట్టెల మల్లేష్ యాదవ్, ఎర్రోళ్ల అశోక్, గోదా రమేష్ యాదవ్, చీపిరి గణేష్ యాదవ్, రంగంపల్లి శ్రీధర్ గౌడ్, మంగలి మల్లేష్ శంకరయ్య యాదవ్, కమ్మరి రవి చారి, రంగంపల్లి మల్లేష్ గౌడ్ మంగలి మహదేవ్, కటిక గణేష్, సిద్ధి రవితేజ. సిద్ది శ్రీధర్, గ్రామ పెద్దలు పాపయ్య ప్రతాపరెడ్డి, దాదిమియా. మంగలి రామచంద్రయ్య,బస్తాపురం అంజయ్య, గోదా యాదయ్య, ఎర్రోళ్ల లక్ష్మయ్య,డీలర్ బుచ్చయ్య,బక్కని శీను, బి. నర్సింలు, మద్దూరి రాజు పాల్గొన్నారు.



## సబ్సిడీ జిలుగు విత్తనాలు అందుబాటులో కలవు

**- ఆత్మకూరు(ఎం)మండల వ్యవసాయ అధికారి బి పూజా**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,మే25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆది వారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్)ఆత్మకూరు (ఎం) మండల కేంద్రం నందు పచ్చిరొట్ట ఎరువుల కింద జీలుగు జనుము విత్తనాలు అందుబాటులో కలవు. సబ్సిడీ పోను జీలుగా విత్తనాలు 30 కిలోల బస్తాకు రేటు 2137.50 కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని పశువుల పెంట అందుబాటులో లేని రైతులు బదులుగా పచ్చి రొట్టెలను సాగు చేసి భూసారాన్ని పెంచుకోవాల్సిందిగా ఆత్మకూరు(ఎం)మండల వ్యవసాయ అధికారి బి పూజా ఒక ప్రకటనలో తెలిపినారు. రైతులు తమ ఆధార్ కార్డు జీరాక్స్ మరియు పట్టాదారు పాస్ బుక్ జీరాక్స్ తీసుకుని వచ్చి తీసుకుని వెళ్ళాలని తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య- అనిత దంపతులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే25:** వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం రోజు ఉదయం తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,- అనిత దంపతులు.

## ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి దంపతులు వివాహ వార్షికోత్సవం సందర్భంగా కర్మన్ ఘాటు హనుమాన్ ఆలయంలో పూజలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు తాజామాజీ శాసనసభ్యురాలు మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గొంగిడి దంపతులకు వేద పండితులు ఆశీర్వచనాలు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అరుణాచలం గిరిప్రదక్షిణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే25:** వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అనిత దంపతులు అరుణా చలం క్షేత్రంలో కుటుంబ సమేతంగా గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు.



## అవును.. ఆ మంత్రులిద్దరూ కలిసిపోయారు



**గోదావరి:**కూటమి ప్రభుత్వంలో 25 మంది మంత్రులు ఉంటే.. వీరిలో జనసేన, బీజేపీ నుంచి కూడా మంత్రులు ఉన్నారు. అయితే.. ఎవరి సిద్ధాంతాలు వారివి.. ఎవరి పార్టీలైన్లు వారివి. ఈ క్రమంలో మంత్రులుగా ఉన్న ప్పటికీ.. కలివిడి మాత్రం లేకుండా పోయింది. అయితే.. జనసేన–టీడీపీకి చెందిన ఇద్దరు మంత్రులు మాత్రం కలిసిపోయారని తెలిసింది. ఈ వ్యవహారం పార్టీల్లోనూ మంత్రివర్గంలోనూ చర్చకు వచ్చింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకుచెందిన వారిలో ఇద్దరు మంత్రులు వేర్వేరు పార్టీలకు చెందిన వారు ఉన్నారు. నిన్నటి వరకు వారు ఎవరికి వారుగా పనులు చేసుకున్నారు. ఎవరికి వారుగానే ఉన్నారు. దీంతో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు విఘాతం ఏర్పడుతోందన్న చర్చ జోరుగా సాగింది. అంతేకాదు.. ఎవరికి వారు తమ తమ శాఖలకే పరిమితం అయ్యారు. ఈ పరిణామాలు.. పార్టీలోనూ.. చర్చకు దారితీశాయి. ఇటీవల ఓ కార్యక్రమం నిర్వహణ విషయంలోనూ కొన్నికొన్ని జిల్లాల్లో మంత్రులు కలిసి రాలేదు. ఇది మరింత ఇబ్బందిగా మారి.. సదరు కార్యక్రమం కూడా పెద్దగా ఫోకస్ కాలేదు. దీనిపై మంత్రివర్గంలోనూ చర్చకు వచ్చింది. మంత్రులు కలివిడిగా ఉండాలని.. మీరే కలివిడిగా లేకపోతే.. ఎలా? అంటూ.. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు మంత్రులకు క్లాస్ ఇచ్చారు. ఇకపై ఇలా చేస్తే ఊరుకునేది కూడా లేదని సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు. ఈ పరిణామాల తర్వాత.. ఎక్కడ ఎవరు కలిసి పనిచేస్తున్నారో తెలియదు కానీ.. తూర్పులో మాత్రం ఇద్దరు మంత్రులు కలిసిపోయినట్టు తెలిసింది. ఇద్దరూ కలిసి కార్యక్రమాలకు హాజరు కావడం.. ప్రభుత్వం తరఫున పనులు చేసేందుకు రెడీ కావడం వంటివి కూటమి సర్కారులో చర్చగా మారింది. అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రులు ఇద్దరూ కలివిడిగా ఉండడం కూడా.. పార్టీలలోనూ చర్చకు దారి తీసింది. దీనివల్ల ప్రజలకు సరైన సంకేతాలు వెళ్తాయని అంచనా వేస్తున్నారు.

## ఫ్లాపు సినిమాకు ఇంత హడావిడి అవసరమా




**అమరావతి:**చిత్ర పరిశ్రమకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వార్నింగ్ ఇవ్వడంపై వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఫైర్ అయ్యారు. సినిమా వాళ్లను బెదిరించడానికి మీరెవరని, అసలు వాళ్ల సమస్యేంటనేది మీకు తెలుసా అని పవన్ ను ఆయన ప్రశ్నించారు. ప్రజలు తక్కువ ధరకే సినిమాలు చూడాలని గత ప్రభుత్వం కోరుకు ందని, కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో సిట్యుయేషన్స్ దానికి పూర్తి భిన్నంగా ఉన్నాయని ఆయన అన్నారు. జగన్ ప్రభుత్వంలో టికెట్ రేట్లు తగ్గించినప్పుడు పవన్ నోటికొచ్చినట్టు మాట్లాడారని, మా సినిమా మా ఇష్టమొచ్చినట్టు అమ్ముకుంటామని అన్నారని, కానీ ఇప్పుడు మీరేం చేస్తున్నారని ప్రశ్నించారు. పవన్ అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, ప్రతిపక్షంలో ఉంటే మరో మాట మాట్లాడటం సరికాదని పేర్ని నాని పవన్ ను ఉద్దేశించి అన్నారు. చిత్ర పరిశ్రమను పవన్ కళ్యాణ్ ఉద్దరిస్తారనుకుంటే థియేటర్ యాజమాన్యాలపైనే విచారణకు ఆదేశించారని, తను నటించిన హరిహర వీరమల్లు సినిమా రిలీజ్ అవుతుందనే కారణంతోనే పవన్ ఈ విచారణ జరిపించారని, ఆయన సినిమా కోసం థియేటర్ల యజమానులను ప్రభుత్వం బెదిరిస్తుందని, అయినా ఫ్లాపు సినిమా కోసం ఇంత హడావిడి అవసరమా అని పేర్ని నాని హరిహర వీరమల్లుపై కామెంట్స్ చేశారు. హరి హర వీరమల్లు విషయానికొస్తే కోవిడ్ కు ముందు మొదలైన

ఈ సినిమాకు ముందు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించగా ఆ తర్వాత ఆయన కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకున్నారు. దీంతో వీరమల్లును ఏఎం జ్యోతికృష్ణ పూర్తి చేశారు. నిధి అగర్వాల్ హీరోయిన్ గా, బాబీ డియోల్ విలన్ గా నటించిన ఈ సినిమా వచ్చే నెల 12న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే.

## జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన భవన ప్రారంభం

- **ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే25:** యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మార్త వెంకటేశం ఆధ్వర్యంలో నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు .అనంతరం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రైస్ మిల్లర్స్ సమస్యలను పరిష్కరించేందుకు, ప్రభుత్వం నుంచి రావాల్సినటువంటి పెండింగ్ బకాయిలను ఇప్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. రైతులు పండించిన పంటను కొనేందుకు ఈసారి కొనుగోలు కేంద్రాలను ఎక్కువగా ఏర్పాటు చేసి రైతులకు మరియు రైస్ మిల్లర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రైస్ మిల్లర్ల అసోసియేషన్ కు ఎల్లప్పుడూ నాయొక్క సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేజ్ చిస్తి,రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంపా నాగేందర్, వి.మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టి చంద్రపాల్ రాష్ట్ర కోశాధికారి,జిల్లా అధ్యక్షులు మార్త వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి కోట మల్లారెడ్డి,జిల్లా కోశాధికారి గౌరిశెట్టి అశోక్, వివిధ జిల్లాల అధ్యక్షులు మరియు రైస్ మిల్లర్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి పట్టణంలో కాంగ్రెసు సేవాదళ్ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే 25:** రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాలతో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం భువనగిరి పట్టణం జగదేవ్ పూర్ చౌరస్తాలో అతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ విజయాలు ప్రగతి పతం సకల జన హితం మన ప్రజా ప్రభుత్వం మన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుకుంటూ వస్తున్నాం. ఒక సంవత్సరంనరలో దేశంలో రాష్ట్రంలో చేపట్టిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున ఉద్యోగ నియమాకాలు చేపట్టింది. వివిధ శాఖల్లో 5868 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం రాజీవ్ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పెంపు గృహజ్యోతి ఉచిత విద్యుత్ 50 నుంచి 200 వరకు . 500 కు గ్యాస్ సబ్సిడీ సిలిండర్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పథకం ఐదు లక్షల వరకు రాజీవ్ యువ వికాస్ ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీలు యువకులకు నిరుద్యోగులకు 6000 కోట్లు సబ్సిడీ రుణాలు రైతులకు రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా పథకం సన్న ధాన్యానికి 500 బోనస్ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతులకు ఉచిత విద్యుత్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెట్టుబడి వెల్లువా ఎస్సీ వారికి వర్గీకరణ యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలు ఒకే క్యాంప్ ఆఫీస్ లో ఉండేలా ప్రతి నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ పోలీస్ కుటుంబాల పిల్లలకు న్యాయమైన విద్య అందించే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ గురుకులాలు డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంపు ఫ్యూచర్ సిటీ రీజినల్ రింగ్ రోడ్ ఉస్మానియా యూనివర్సిటీ మెట్రో మూసి పునర్జీవ గాంధీ సరోవరం హైదరాబాద్ మురికినీటి మూసి నది ఉన్నది ప్రాజెక్టు ప్రభుత్వం చేపడుతుంది. అంతర్జాతీయ స్థాయిలో గాంధీ సరోవరం తీర్చిదిద్దుతుంది. నిరుపేదలకు సన్నబియ్యం దేశంలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులకు సన్నబియ్యం పంపిణీ ప్రారంభించింది. ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా అందిస్తున్నారు. రాబోయే రోజుల్లో భోనగిరి పట్టణం అభివృద్ధికి చేయాలని అన్నారు. పార్టీ పటిష్టం కోసం కార్యకర్తలు స్థానిక సంస్థలు ఎన్నికలు రాబోతున్న సందర్భంగా ప్రజా ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు రాబోయే రోజుల్లో పార్టీ పటిష్టతకు పాటుపడతామని అలాగే ప్రతి గ్రామం పట్టణం ఇద్దరు చొప్పున నియమించి జెండా ఆవిష్కరణ పార్టీ నిబంధనలు బూతు స్థాయి పటిష్టత ఆ రోజుల్లో హిందుస్థాన్ సేవాదళ్ స్థాపించిన నాయకుడు డాక్టర్ ఎన్ఎస్ హార్డికర్ సేవాదళ్ బోర్డ్ ఏర్పాటు చేసినారు. శిక్షణ కార్యక్రమాలు వాలంటరీ తయారు చేసి గ్రామ గ్రామాన బ్రిటిష్ వారిని తరిమికొట్టే విధివిధానాలు చేసినారు. కత్తి సాము కర్ర సామ్ మరెన్నో




విద్యలు నేర్పించినారు. స్వతంత్ర పోరాటంలో హిందుస్థాన్ సేవాదళ్ స్థాపించిన నాయకుడు అలాగే కాంగ్రెస్ సేవాదళ్ పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సేవాదళ్ వాళ్లు చేసినారు. ఎంతో త్యాగదనుల పోరాటం రాబోయే రోజుల్లో మన మాజీ ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ ప్రధానిని చేయడం లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో యాదాద్రి జిల్లాలో అన్ని మండలాల్లో కమిటీలు వేసి బూతు స్థాయి గ్రామస్థాయి మండల టౌన్ సాయి నియామకం జరిపి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామని అన్నారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎండి అవేచి చిస్తి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ కౌన్సిలర్ ఎండి లైక్ హైమద్ కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్ భువనగిరి పట్టణ సేవాదళ్ అధ్యక్షులు దాకూరి ప్రకాష్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎండి వాజిద్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ తాడూరు నరసింహ మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్ బెండ శ్రీకాంత్ నక్కల ఆదినారాయణ బర్రె నరేష్ నరాల జంగయ్య పెంట ప్రవీణ్ కారం కొండ వెంకటేష్ బిస్కుంట సత్యనారాయణ గుర్రాల శ్రీనివాస్ చందు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక సర్వే ఫలితం..రేవంత్ చంద్రబాబు ప్రభుత్వాలకు గట్టి హెచ్చరికే

**కర్ణాటక:**సరిగ్గా రెండేళ్లు అవుతోంది కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి.. గెలిచిన వెంటనే సీఎం పదవి కోసం రేస్ మొదలైంది. చివరకు చెరో రెండున్నరేళ్లు సిద్ధరామయ్య, డీకే శివకుమార్ లు సీఎంలుగా ఉండేలా ఒప్పందం కుదిర్చింది అధిష్ఠానం. ఇప్పుడు మరో ఆరు నెలల్లో సిద్ధరామయ్య పదవి నుంచి దిగిపోవాల్సి ఉంది. ఈలోగానే కర్ణాటకలో పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ, కొడెమో టెక్నాలజీస్ 10,481 శాంపిల్స్ తో ఏప్రిల్ 17– మే 18 మధ్య నిర్వహించిన సర్వే పెద్ద బాంబు పేల్చింది. కర్ణాటకలో మొత్తం 224 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే.. ప్రతిపక్ష బీజేపీ ఏకంగా 51 శాతం ఓట్లతో 136 నుంచి 159 సీట్లతో ఘన విజయం సాధిస్తుందని సర్వే పేర్కొంది. కాంగ్రెస్ 40.3 శాతం ఓట్లతో కేవలం 62–82 స్థానాలకు పడిపోతుందని.. జేడీఎస్ మరింత ఘోరంగా 5 శాతం ఓట్లతో 3–6 స్థానాలు మాత్రమే గెలుచుకుంటుందని తెలిపింది. ఈ సర్వే ప్రకారమే చూస్తే.. అధికార కాంగ్రెస్ పై బీజేపీ 10 శాతం పైగా ఓట్ల ఆధిక్యంలో ఉంది. రెండేళ్ల కిందటి ఎన్నికల్లో కాంగ్రెస్ 42.88 శాతం ఓట్లతో 135 స్థానాలు, బీజేపీ 36 శాతం ఓట్లతో 66, జేడీఎస్ 13.29 శాతం ఓట్లతో 19 సీట్లు నెగ్గాయి. నాడు బీజేపీ అవినీతి పాలన,




యడియూరప్ప స్థానంలో బొమ్మైను సీఎంగా చేయడం, ఇతర వైఫల్యాలతో ఓడిపోయింది. కానీ, రెండేళ్లలోనే సీన్ మారిపోయింది. బీజేపీ బాగా పుంజుకొంది. దీనికితోడు ఇటీవల పాకిస్థాన్ పై మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు బీజేపీ మైలేజీని బాగా పెంచాయని తెలుస్తోంది. ఇక సూపర్ సిక్స్ అంటూ హామీలతో కర్ణాటకలో నెగ్గిన కాంగ్రెస్.. వాటిని అమలు చేయడంలో నానాతిప్పలు పడుతోంది. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, కర్ణాటకకే చెందిన మల్లికార్జున ఖర్గే అయితే.. సాధ్యం కాని హామీలు ఎందుకిచ్చారు? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు కూడా. వీటికితోడు పాలనా వైఫల్యాలు కూడా హస్తం పార్టీని కర్ణాటకలో దెబ్బకొట్టేలా కనిపిస్తున్నాయి. కర్ణాటక మోడల్ నే ఫాలో అవుతూ.. ఏడాదిన్నర కిందట జరిగిన ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చింది. ఇక్కడా కొన్ని ఇబ్బందులు పడుతూనే వాటిని అమలు చేస్తోంది. ప్రధానంగా రైతు రుణమాఫీపై విమర్శలు బాగా వచ్చాయి. దీనికితోడు ఖజానా ఖాళీ కావడం, మంత్రివర్గం పూర్తిస్థాయిలో లేకపోవడం, కొన్ని పాలనా నిర్ణయాలు తెలం గాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెనక్కు లాగుతున్నాయి. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ విజయాలను చూసి ఏపీలో సూపర్ సిక్స్ పేరిట టీడీపీ కూటమి హామీలు ఇచ్చింది. టీడీపీ/జనసేన మ్యానిఫెస్టోను విడుదల కూడా చేశాయి. అయితే, వీటిలో చాలా తేలికైన మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాలనే అమలు చేయలేకపోతోంది చంద్రబాబు ప్రభుత్వం. ప్రతిపక్ష వైసీపీ దాడి నుంచి తప్పించుకోలేక నానా తిప్పలు పడుతోంది.

మరి ఆరు నెలల్లో తెలంగాణలో, వచ్చే ఏడాది నాటికి ఏపీలో ప్రభుత్వాలు రెండేళ్లు పూర్తి చేసుకుంటాయి. అప్పటికి ఏదైనా సంస్థ సర్వే చేస్తే ఫలితాలు ఎలా ఉంటాయో?

## పిల్లి కంటే పెద్ద ఎలుక.. 2.5 అడుగుల పొడవు, రెండు కిలోల బరువు



**హైదరాబాద్:**ఈ ప్రపంచంలో ఇప్పటికీ మనం చాలా జీవులను చూడలేదు. అలాంటి జీవులు మన కంట పడినప్పుడు ఆశ్చర్యం కలుగుతుంది. అలాంటి ఆశ్చర్యం కలిగించే ఒక జీవి ఇప్పుడు వార్తల్లో నిలిచింది. ప్రస్తుతం అలాంటి జీవి మరేదో కాదు ఒక ఎలుక. దీనిని ఇటీవలే కనుగొన్నారు. దీని సైజు నిజంగా ఒక పిల్లి కంటే పెద్దదిగా ఉంది. ఈ ఎలుకను చూసి శాస్త్రవేత్తలు సైతం ఆశ్చర్యపోయారు. మొదటి చూపులోనే అసలు ఇంత పెద్ద ఎలుక ఉంటుందా అని ఆలోచనలో పడ్డారు. 2.5 అడుగుల పొడవు.. కత్తి లాంటి పళ్లు!

మిర్రర్ వెబ్‌సైట్‌లో వచ్చిన ఒక నివేదిక ప్రకారం.. ఈ ఎలుకలు పాపువా న్యూ గినియాలోని ఎత్తైన కొండ ప్రాంతాల్లో దొరికాయి. వీటి పొడవు 2.5 అడుగుల (సుమారు 76 సెంటీమీటర్లు) కంటే ఎక్కువ ఉంటుంది. వీటికి కత్తి లాంటి బలమైన పళ్లు, దట్టమైన బొచ్చు ఉన్నాయి. ప్రస్తుతం శాస్త్రవేత్తలు దీనికి 'సబ్–ఆల్పైన్ వూలీ ర్యాట్' అని పేరు పెట్టారు. డైలీ మెయిల్ అనే ఇంగ్లీష్ వెబ్‌సైట్‌లో వచ్చిన వార్త ప్రకారం.. ఈ ఎలుక మొదటిసారిగా ప్రపంచానికి కనిపించింది. అది ఆహారం కోసం వెతుకుతున్నప్పుడు. శాస్త్రవేత్తల ప్రకారం.. ఈ ఎలుక పాపువా న్యూ గినియాలోని మౌంట్ విల్‌హెమ్ శిఖరాల్లో కనిపిస్తుంది. ఈ జీవిని ఎవరు కనుగొన్నారు? మీడియా నివేదికల ప్రకారం.. ఈ ఎలుకను కనుగొన్న ఘనత ఫ్రాంటిసెక్ వెజ్మెల్కా అనే శాస్త్రవేత్తకు దక్కుతుంది. ఈయన చెక్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, చెక్ రిపబ్లిక్‌లోని సౌత్ బోహేమియా యూనివర్సిటీలోని బయాలజీ సెంటర్‌లో శాస్త్రవేత్తగా పనిచేస్తున్నారు. ఈ జీవి గురించి ఆయన మాట్లాడుతూ.. "ఇప్పటివరకు ఈ జీవులను మ్యూజియంలలో బొమ్మల రూపంలోనే చూసేవాళ్ళం. అందుకే దీని గురించి ప్రజలకు పెద్దగా తెలియదు. అయితే, ఈ జీవిని చూస్తే ఉష్ణమండల పర్వతాల జీవవైవిధ్యం గురించి ఇంకా చాలా తెలుసుకోవాల్సి ఉందని అర్థమవుతుంది" అని అన్నారు. రెండు కిలోల బరువు"ఈ జీవి గురించి నాకు తెలిసిన వెంటనే, నేను వెంటనే దాని కోసం వెతుకుతూ బయలుదేరాను. ఆరు నెలల ట్రిప్‌లో వెజ్మెల్కా చాలా ఆదివాసీ తెగలతో కలిసి ఈ రహస్య జీవి గురించి సమాచారం సేకరించాడు. ప్రపంచం కోసం నేను దాని నిజమైన ఆవాస స్థలాల ఫోటోలను కూడా తీశాను. అది ప్రపంచానికి తెలిసినప్పుడు అందరూ ఆశ్చర్యపోయారు" అని అన్నారు.

ఈ జీవి బరువు దాదాపు రెండు కిలోలు ఉంటుంది. ఇది రాత్రిపూట తిరిగే జీవి (నిశాచరి), చా లా రహస్యంగా జీవిస్తుంది. ప్రకృతిలో ఇంకా ఎన్నో వింతలు, విశేషాలు దాగి ఉన్నాయని ఈ ఆవిష్కరణ నిరూపిస్తుంది.

## 233 ఏళ్ల నాటి 'పెన్నీ' కాయిన్‌కు ఇక సెలవు అమెరికాకు ఏటా రూ.477 కోట్లు ఆదా


**అమెరికా:**అమెరికాలో అత్యంత తక్కువ విలువైన కాయిన్ 'పెన్నీ' (1 సెంట్) త్వరలో చరిత్రలో కలిసిపోనుంది. ఈ మేరకు అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఓ ప్రకటన జారీ చేసింది. దాని ప్రకారం.. 2026 ప్రారంభం నుంచి కొత్త పెన్నీ కాయిన్‌ల ఉత్పత్తిని పూర్తిగా నిలిపివేస్తారు. ఈ నిర్ణయం ఆ నాణేన్ని తయారు చేయడానికి అయ్యే ఖర్చు, దాని తక్కువ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని తీసుకున్నారు. ఈ నిర్ణయం వల్ల అమెరికాకు ఏటా దాదాపు రూ.477 కోట్లు ఆదా అవుతుంది. ఏటా రూ.477 కోట్ల ఆదా.. ఎలా? ప్రస్తుతం ఒక పెన్నీ కాయిన్‌ను తయారు చేయడానికి దాదాపు 3.7 సెంట్లు (మన రూపాయల్లో సుమారు రూ.3.08) ఖర్చవుతుంది. అంటే, దాని ముద్రిత విలువ కంటే ఇది దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ. 2024లో అమెరికా మింట్ (నాణేలు ముద్రించే సంస్థ) 3.17 బిలియన్ పెన్నీ కాయిన్‌లను తయారు చేసింది. దీనికి దాదాపు 85 మిలియన్ డాలర్లు (మన రూపాయల్లో సుమారు రూ.710 కోట్లు) ఖర్చయింది. ఈ ఉత్పత్తిని ఆపేయడం వల్ల ప్రభుత్వానికి ఏటా దాదాపు 56 మిలియన్ డాలర్లు (సుమారు రూ.477 కోట్లు) ఆదా అవుతుంది. పాత పెన్నీ కాయిన్‌లు ఏం అవుతాయి? కొత్త పెన్నీ



కాయిన్‌ల ఉత్పత్తిని ఆపేసినా ఇప్పటికే చెలామణిలో ఉన్న కాయిన్‌లు మాత్రం చెల్లుబాటు అవుతాయి. అంటే వాటిని ఉపయోగించుకోవచ్చు. ప్రస్తుతం అమెరికాలో దాదాపు 114 బిలియన్ల పెన్నీ కాయిన్‌లు చెలామణిలో ఉన్నాయి. నగదు లావాదేవీలపై ప్రభావంపెన్నీ ఉత్పత్తి నిలిచిపోయిన తర్వాత నగదు లావాదేవీలలో ధరలను దగ్గరి 5 సెంట్ల వరకు రౌండ్ ఆఫ్ చేస్తారు. కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో ఇది ఇప్పటికే అమల్లో ఉంది. డిజిటల్ లావాదేవీలపై దీని ప్రభావం ఏమీ ఉండదు. పెన్నీ కాయిన్ మొదటిసారిగా 1793లో విడుదలయ్యింది. 1909 నుంచి దీనిపై అప్పటి అధ్యక్షుడు అబ్రహం లింకన్ బొమ్మ ముద్రిస్తున్నారు.

# ఆస్తి ఎంతున్నా కావాలి.. రాజధాని అమరావతి పరిమితేంది సామీ

**అమరావతి:**ఏపీ రాజధాని అమరావతి మీద తరచూ వినిపించే వాదన ఏమంటే.. అంత భూమి ఎందుకు? అంత భూమిని రైతుల నుంచి సేకరించాల్సిన అవసరం ఏమిటి? కాస్త భూమి తీసుకొని చకచకా నాలుగైదు భారీ భవనాలు కట్టించేస్తే సరిపోతుంది కదా అని. అందుకు వేలాది ఎకరాల అవసరం ఏమిటి? అన్న ప్రశ్నలు తరచూ ఎదురవుతుంటాయి. ఇలాంటి లెక్కలు మాట్లాడే వారికి ఒకే ఒక్క సూటిప్రశ్న. మన ఆస్తుల్ని పెంచుకోవటానికి అనుక్షణం తపిస్తుంటాం. ఎంత సంపద ఉన్నా.. ఇంకా ఇంకా కావాలని కోరుకుంటాం. వ్యక్తిగతంగా ఆస్తిపాస్తుల విషయంలోనే రాజీ పడనప్పుడు.. ఒక జాతికి చెందిన రాజధాని నిర్మాణం విషయంలో పరిమితులు ఎందుకు పెట్టుకోవాలి?పరిమిత భూమిలోనే ఎందుకు ఏర్పాటు చేసుకోవాలి. రాజధాని నగరం అన్నది ఒక జీవన విధానం. అదో కల్చరల్ సెంటర్ అవుతుంది. రాజధాని నగరం అన్నది నాలుగు ఎత్తైన భవనాలు మాత్రమే కాదు. తరతరాలు ఆ నగరంలో సౌకర్యవంత నివాసాలు ఉండేలా ప్లాన్ చేయాల్సి ఉంటుంది. భూమి పరిమితం. అలాంటప్పుడు రాజధాని పరిధిని పరిమితి చట్రాల్లో చుట్టేస్తే.. మహానగరంగా ఉండే అవకాశాన్ని మనమే మిస్ అవుతాం.హైదరాబాద్ ను తీసుకోండి. ఇప్పుడు కొన్ని రోడ్లను చూస్తే.. అక్కడ విస్తరణకు



అవకాశం ఉండదు.కొండాపూర్ నుంచి గచ్చిబౌలికి నిత్యం లక్షలాది మంది ప్రయాణిస్తుంటారు. రద్దీ వేళల్లో.. ఆ రోడ్లను కాస్త విస్తరిస్తే బాగుండని అనుకుంటాం. కానీ.. అదెప్పటికి సాధ్యం కాదు. ఎందుకుంటే.. రోడ్డుకు అనుకొని ఆకాశాన్ని తాకే ఎత్తైన భవనాలు ఉంటాయి. వాటిని తీసేసి.. రోడ్డు విస్తరణ అసాధ్యం. పదిహేనేళ్ల క్రితం ఇదే రోడ్డును చూసినోళ్లు... ఇంత పెద్ద రోడ్డు అవసరమా? అనోళ్లు ఉన్నారు. ఈ రోజున ఆ రోడ్డు సరిపోవటం లేదు. మరి.. మరో పాతికేళ్ల తర్వాత పరిస్థితి ఆలోచిస్తేనే భయం వేస్తుంది. పాలకులకు దూరదృష్టి లేకపోతే ఇలాంటి ఇబ్బందే ఏర్పడుతుంది.

ఇక్కడే మరో ఉదాహరణ ప్రస్తావిస్తా. అందరికి తెలిసిన హైదరాబాద్ ఓఆర్ఆర్ సంగతే చూస్తే.. గచ్చిబౌలి ఎంట్రన్స్ లోనూ.. కొన్ని ఎగ్జిట్ల వద్ద తీవ్రమైన ట్రాఫిక్ జాం అవుతోంది. ఇప్పుడే ఇలా ఉంటే.. వచ్చే పాతికేళ్లలో పరిస్థితి ఏమిటి? అన్నది ప్రశ్న. మొత్తంగా చెప్పేదేమంటే.. ఒక రాజధాని నగరాన్ని నిర్మించే వేళలో.. పరిమితులకు పోకూడదు. భవిష్యత్ ప్రయోజనాల్ని పరిగణలోకి తీసుకోవాలి. భూసేకరణ పరిమితం అనుకుంటే.. ఇప్పుడు బాగానే ఉంటుంది.కానీ.. భవిష్యత్తులో ఇంత చెత్తగా డిజైన్ చేసినోడు ఎవరంటూ బండ బూతులు తిట్టటం ఖాయం. ప్రతిది రెడీమెడీగా.. ఇన్ స్టెంట్ గా అయిపోవాలన్న యావ ఈ తరానికి ఎక్కువ. అందుకు తగ్గట్లే రాజకీయ నాయకులు సైతం తమ రాజకీయ అవసరాల కోసం రాజధాని నిర్మాణం మాయాబజార్ సినిమాలో సీన్ల మాదిరి.. వెనువెంటనే ఆవిష్కృతం కావాలని తపిస్తుంటారు. అలాంటి తొందరపాటుకు గురి కాకుండా.. తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేదంటే కష్టాలు ఖాయం. రాక రాక ఏపీకి రాజధాని నగరం తయారవుతున్న వేళ.. పొదుపు పరిమితులు పెట్టుకునే కన్నా.. భవిష్యత్ ప్రయోజనాలకు అనుగుణంగా డిజైన్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ విషయాన్ని అస్సలు మర్చిపోకూడదు.

# 1.65 లక్షల భారతీయ వీసా అప్లికేషన్స్ రిజెక్ట్ వారికి రూ.1410 కోట్ల ఆదాయం




**యూరోప:**తాజాగా షెంజెన్ వీసాల తిరస్కరణకు సంబంధించిన కీలక విషయం తెరపైకి వచ్చింది. ఈ మేరకు యూరోపియన్ కమిషన్ విడుదల చేసిన నివేదికలో.. ఐరోపా దేశాల్లో పర్యటించేందుకు ఇచ్చే షెంజెన్ వీసా ధరఖాస్తుల్లో గతేడాది లక్షలాది సంఖ్యలో తిరస్కరణకు గురైనట్లు తెలిసింది. ఈ రిజెక్ట్ అయిన వీసాల్లో భారత్ మూడో స్థానంలో నిలవడం గమనార్హం.అవును... షెంజెన్ కంట్రీస్ లో పర్యటించేందుకు ఇచ్చే షెంజెన్ వీసా అప్లికేషన్స్ గత ఏడాది లక్షల్లో తిరస్కరణకు గురయ్యాయి. ఈ జాబితాలో భారత్ మూడో స్థానంలో నిలిచినట్లు నివేదికలు వెల్లడించాయి. ఇందులో భాగంగా.. భారత్ నుంచి వచ్చిన ధరఖాస్తుల్లో 1.65 లక్షల అప్లికేషన్లు రిజెక్ట్ అవ్వగా.. తద్వారా సుమారు రూ.136 కోట్లు కోల్పోయారు.వాస్తవానికి.. షెంజెన్ సభ్యదేశాలకు గత ఏడాది భారీ సంఖ్యలో వీసా దరఖాస్తులు రాగా.. అందులో ఏకంగా 17 లక్షల అప్లికేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. ఈ దరఖాస్తు రుసుములతో రూ.1,410 కోట్లు ఆదాయం వచ్చినట్లు అంచనా. ఈ క్రమంలోనే భారత్ నుంచి 11.08 లక్షల దరఖాస్తులు రాగా.. వాటిలో ఏకంగా 1.65 లక్షల అప్లికేషన్లు రిజెక్ట్ అయ్యాయి.ఇలా అత్యధిక సంఖ్యలో భారతీయుల వీసా అప్లికేషన్లు తిరస్కరించిన దేశాల్లో 31 వేల అప్లికేషన్స్ తో ఫ్రాన్స్ ముందుండగా.. తర్వాత స్థానాల్లో స్విట్జర్లాండ్ (26,000), జర్మనీ (15,000), స్పెయిన్ (15,000), నెదర్లాండ్స్ (14,500) కూడా భారీ సంఖ్యలో భారతీయుల వీసాలను తిరస్కరించిన దేశాల్లో ఉన్నాయి. ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏమిటంటే.. ఈ దేశాలే భారీ సంఖ్యలో వీసాలు జారీ చేశాయి!ఇక అత్యధికంగా షెంజెన్ వీసా తిరస్కరణకు గురైన దేశాల జాబితాను పరిశీలిస్తే...కాగా.. షెంజెన్ అంటే 29 ఐరోపా దేశాల సమాఖ్య అనే సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. ఆయా దేశాల్లో 90 రోజుల వరకూ పర్యటించేందుకు వీలుగా షెంజెన్ వీసాలను జారీ చేస్తుంటారు. ఏదైనా షెంజెన్ దేశం ఈ వీసాను జారీ చేస్తే... దానితో ఇతర షెంజెన్ దేశాల్లో పర్యటించేందుకు అనుమతి లభిస్తుంది. ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ, నెదర్లాండ్స్, బెల్జియం, ఆస్ట్రియా, బల్గేరియా, డెన్మార్క్ మొదలైన దేశాలు ఈ పరిధిలోకి వస్తాయి!

# వచ్చేస్తోంది శాటిలైట్ ఇంటర్నెట్ టారిఫ్ వివరాలివే

**హైదరాబాద్:**ఏ ప్రాంతంలో ఉన్నప్పటికీ అత్యధికవేగంతో ఇంటర్నెట్ సేవలు పొందే అవకాశం ఇప్పుడు భారత్ లోనూ అందుబాటులోకి వచ్చేస్తోంది. ఇందులో భాగంగా.. దేశంలో త్వరలో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు అందుబటులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో తొలిదశలో యూజర్లను ఆకట్టుకునేందుకు తక్కువ ధరలోనే డేటా సేవలను అందించనున్నారని తెలుస్తోంది.అవును... ఎలాన్ మస్క్ కు చెందిన స్టార్ లింక్ తో పాటు ఇతర కంపెనీలు కలిసి త్వరలో భారత్ లో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నాయి. ఈ క్రమంలో డేటా సేవలను తక్కువ ధరకే అందించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇందులో భాగంగా.. నెలకు 10 డాలర్ల కంటే తక్కువ (సుమారు రూ.840)కే ప్లాన్ ధరలు ఉండొచ్చని అంటున్నారు.ముందు ఆయా కంపెనీలు తమ యూజర్ బేస్ ను పెంచుకోవడంపై దృష్టిసారించే అవకాశం ఉందని అంటున్నారు. ఈ నేపథ్యంలో 10 డాలర్ల కంటే తక్కువ ధరకే




అన్ లిమిటెడ్ ఇంటర్నెట్ ను అందించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ క్రమంలో ముందుగా 10 మిలియన్ కస్టమర్లను చేరుకోవడం ద్వారా స్పెక్ట్రం కాస్ట్ ను భర్తీ చేసుకోవడం సాధ్యమవుతుందని పరిశీలకులు పేర్కొంటున్నారు.వాస్తవానికి లైసెన్స్ ఫీజులు, స్పెక్ట్రం ఛార్జీలు ఎక్కువగానే ఉన్నాయని అంటున్నారు పరిశీలకులు! ఇందులో భాగంగా.. ఒక్కో అర్బన్ యూజర్ నుంచి రూ.500 చొప్పున ఫీజు వసూలు చేయాలని ట్రాయ్ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఇది సాధారణ సర్వీసులతో పోలిస్తే చాలా ఎక్కువ! మరోపక్క ఎం.హెచ్.జెడ్ స్పెక్ట్రానికి ఏడాదికి మినిమం రూ.3,500 ఫీజును ట్రాయ్ ప్రతిపాదించింది.ఈ స్థాయిలో ఫీజులు, స్పెక్ట్రం ఛార్జీలు ఉన్నప్పటికీ ప్రస్తుతానికి వినియోగదారులను పెంచుకునే క్రమంలో తక్కువ ధరకే ఈ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు అందించనున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఈ నేపథ్యంలో.. దేశీయంగా స్టార్ లింక్ సేవలు ప్రారంభించేందుకు ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ ఆమోదం తెలపాల్సి ఉంది. ఈ అనుమతులు లభిస్తే శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు త్వరలోనే పౌరులకు అందుబాటులోకి రానున్నాయి.


# ఆ ప్రకటనతో సంబంధం లేదంటున్న విజయసాయిరెడ్డి



**అమరావతి:**మాజీ ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పేరిట వచ్చిన ప్రకటనలపై ఆయన వివరణ ఇచ్చారు. ఆ ప్రకటనలకు తనకు సంబంధం లేదని స్పష్టం చేశారు. తాను ఏది చెప్పాలని అనుకున్నా అధికారిక 'ఎక్స్'ఖాతాలోనే చెబుతానన్నారు. జగన్ వ్యాఖ్యలను తాను ఖండిస్తూ పత్రికా ప్రకటనలో ఇచ్చానంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. తన ఎక్స్ అకౌంటులో ఈ మేరకు ట్వీట్ చేశారు."నా పేరు మీద సర్క్యులేట్ అవుతున్న పత్రికా ప్రకటన విషయం మీడియాలో కొందరు మిత్రుల ద్వారా తెలిసింది. ఆ ప్రకటన నాది కాదు. నేను చేసిన, చేయబోయే పత్రికా ప్రకటనలు నా అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా మాత్రమే వెలువడతాయి . గమనించగలరు." అంటూ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. విజయసాయిరెడ్డి తన మూడున్నరేళ్ల ఎంపీ పదవిని వదులుకుని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అమ్ముడుపోయారంటూ రెండు రోజుల క్రితం మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించిన విషయం తెలిసిందే. దీనిపై విజయసాయిరెడ్డి స్పందించి జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేసినట్లు శనివారం ఉదయం నుంచి సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది."నేను ప్రలోభాలకు లొంగను.. ఎవరికీ భయపడను. నా వ్యక్తిత్వం ఎప్పుడూ ఇలాగే ఉంటుంది. మూడు దశాబ్దాలుగా నాకు రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో అనుబంధం ఉంది. పదవి వచ్చాక నువ్వే మారిపోయావు." అంటూ జగన్ ను ఉద్దేశించి విజయసాయిరెడ్డి విమర్శలు చేసినట్లు సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతోంది. అయితే ఈ ప్రకటన మాత్రం విజయసాయిరెడ్డి ట్విటర్ అకౌంటులో కనిపించలేదు. దీంతో ఆయన సన్నిహితులు విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు చెబుతున్నారు.తాను చేయని ప్రకటన తనపేరుతో సర్క్యులేట్ అవడంపై విజయసాయిరెడ్డి స్పందించారు. తాను ఏది చెప్పాలన్నా తన అధికారిక ట్విటర్ అకౌంటు ద్వారానే చెబుతానని స్పష్టం చేశారు. దీంతో ఉదయం నుంచి జగన్ కు విజయసాయిరెడ్డి కౌంటరు ఇచ్చారంటూ జరుగుతున్న ప్రచారం ఫేక్ గా తేలిపోయింది. అయితే విజయసాయిరెడ్డి పేరుతో ఆ ప్రకటన ఎవరు తెరపైకి తెచ్చారనేది చర్చకు దారితీస్తోంది.గత కొంతకాలంగా వైసీపీ అధినేత జగన్ పై విజయసాయిరెడ్డి వ్యతిరేకతతో ఉన్నారు. ఆయన చుట్టూ ఉన్న కోటరీ వల్ల తనకు స్థానం లేకపోయిందన్న ఆవేదనతో వైసీపీకి రాజీనామా చేశారు. ఏకంగా రాజకీయాల నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించారు. ఇదే సమయంలో లిక్కర్ స్కాంపై జరుగుతున్న దర్యాప్తులో ప్రభుత్వానికి విజయసాయిరెడ్డి సహకరిస్తు వైసీపీ నేతలను ఇరికించేలా కీలక సమాచారం ఇస్తున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే జగన్ తన పార్టీ మాజీ నేత విజయసాయిరెడ్డిపై విమర్శలు చేశారని అంటున్నారు.

# విమానాల్లో కిటికీ తెరలు మూసి ఉంచాల్సిందే.. డీజీసీఏ అత్యవసర ఆదేశాలు

**ఢిల్లీ :**పాకిస్తాన్‌తో ఇటీవల సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో భారత పౌర విమానయాన నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన వాణిజ్య విమానయాన సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. రక్షణ శాఖకు చెందిన వైమానిక స్థావరాల (డిఫెన్స్ ఎయిర్‌బేస్‌లు) సమీపంలో విమానాలు టేకాఫ్, ల్యాండింగ్ అయ్యే సమయంలో విండో షేడ్స్ (కిటికీల తెరలు)ను తప్పనిసరిగా మూసివేయాలని సూచించింది. ముఖ్యంగా పాకిస్తా న్‌తో సరిహద్దును పంచుకునే పశ్చిమ భారత స్థావరాల వద్ద ఈ నిబంధనను కచ్చితంగా పాటిం చాలని స్పష్టం చేసింది.రక్షణ దృష్ట్యా కఠిన నిబంధనలువిమానం టేకాఫ్ అయిన తర్వాత 10,000 అడుగుల ఎత్తుకు చేరే వరకు, ల్యాండింగ్ సమయంలో ఈ ఎత్తుకు దిగిన తర్వాత విండో షేడ్స్ మూసి ఉంచాలనే నిబంధన వర్తిస్తుంది. అయితే, అత్యవసర కిటికీల (ఎమర్జెన్సీ ఎగ్జిట్స్) దగ్గర మాత్రం ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉందని డీజీసీఏ తెలిపింది. పహల్గామ్ ఉగ్రదాడికి భారత బలగాలు 'ఆపరేషన్ సింధూర్'తో గట్టి బదులిచ్చిన తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఘర్షణలు తీవ్రమయ్యాయి. ఆ తర్వాత కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినా, దౌత్యపరమైన ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో డీజీసీఏ ఇచ్చిన ఈ సూచనలకు అత్యధిక ప్రాధాన్యత ఏర్పడింది.సైనిక స్థావరాల వద్ద ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై నిషేధండీజీసీఏ తన ప్రకటనలో మరో కీలక సూచన చేసింది. సైనిక స్థావరాల సమీపంలో ఉన్న



విమానాశ్రయాల వద్ద ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై ఉన్న నిషేధం గురించి ప్రయాణికులకు ముందే తెలియజేయాలని విమానయాన సంస్థలకు ఆదేశించింది. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే ఎదుర్కోవాల్సిన కఠిన చర్యల గురించి కూడా ప్రయాణికులకు స్పష్టంగా వివరించాలని సూచించింది. ఈ చర్యలు కేవలం ఆపరేషనల్ సేఫ్టీకి మాత్రమే కాకుండా, ప్రయాణికులు తమకు తెలియకుండానే రక్షణపరమైన కీలక సమాచారాన్ని (మిలిటరీ ఇన్‌ఫర్మేషన్) బయట వ్యక్తులతో పంచుకోకుండా నిరోధించడానికి ఉద్దేశించినవి అని డీజీసీఏ వివరించింది.కచ్చితంగా పాటించాల్సిన విమానాశ్రయాలులేహ్, శ్రీనగర్, జమ్ము, పఠాన్‌కోట్, ఆదంపూర్, చండీగఢ్, బఠిండా, జైసల్మేర్, నాల్, జోధ్‌పూర్, హిండన్, ఆగ్రా, కాన్పూర్, బరేలీ, మహారాజ్‌పూర్, గోరఖ్‌పూర్, భుజ్, లోహెగావ్, దాబోలిమ్ (గోవా), విశాఖపట్నం. ఈ విమానాశ్రయాలు ప్రధానంగా రక్షణ శాఖకు చెందిన ఎయిర్‌బేస్‌లకు సమీపంలో లేదా వాటితో అనుసంధానమై ఉన్నాయి.భారత్-పాక్ గగనతల నిషేధం పొడిగింపుఈ పరిణామాల మధ్య, పాకిస్తాన్‌కు చెందిన విమానాలు భారత గగనతలాన్ని వినియోగించకుండా కేంద్ర ప్రభుత్వం మరోసారి నిషేధాన్ని పొడిగించింది. గతంలో విధించిన గడువు మే 23న ముగిసింది. ఈ నేపథ్యంలో నిషేధాన్ని జూన్ 23 వరకు పొడిగిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా, భారత విమానాలకు గగనతలాన్ని మూసివేస్తూ పాకిస్తాన్ కూడా మరో నెల పాటు నిషేధాన్ని పొడిగించింది. జూన్ 24 తెల్లవారుజామున 4:59 గంటల వరకు తమ గగనతలంలో భారత విమానాలను నిషేధిస్తున్నట్లు పాకిస్తాన్ విమానాశ్రయ అధికారులు వాయు సిబ్బందికి నోటీసులు జారీ చేశారు.

# నడిరోడ్డుపై శృంలిగారం.. బీజేపీ నేత బరితెగింపు



**ఢిల్లీ :**సభ్యసమాజం తలదించుకునే పనికి పాల్పడ్డారో బీజేపీ నాయకుడు! తాను నాయకుడన్న సంగతి కాసేపు పక్కనపెడితే.. కనీసం మనిషి అనే ఇంగితాన్ని కూడా మరిచి ప్రవర్తించాడు! ఇందులో భాగంగా... ముంబై - ఢిల్లీ ఎక్స్ ప్రెస్ వే పై ఒక మహి ళతో లైంగిక సంబంధం పెట్టుకున్నాడు! ఈ వ్యవహారం హైవేపై ఉన్న సీసీటీవీ కెమెరాలో రికార్డైంది. దీనిపై బీజేపీ పెద్దలు మౌనం వహించినట్లు తెలుస్తోంది!అవును... మధ్యప్రదేశ్ లోని మంద్ సౌర్ జిల్లాకు చెందిన బీజేపీ నాయకుడు మనోహర్ లాల్ ధాకడ్.. ముంబై - ఢిల్లీ ఎక్స్ ప్రెస్ వేపై ఒక మహిళతో లైంగిక సంబంధం పెట్టుకున్న వీడియో వైరల్ మారింది! హైవే పై ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలో రికార్డైన ఈ వీడియోపై నెటిజన్లు విరుచుకుపడుతున్నారు. ఈ నేపథ్యంలో అతడిపై బాన్పూరా పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది.

ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు మే 13 నాటివని తెలుస్తోంది. మనోహర్ లాల్ ధాకడ్ ఒక మహిళతో తెల్లటి కారులో నుంచి దిగిన తర్వాత అభ్యంతరకరమైన స్థితిలో కనిపించారు. దీనిపై స్పందించిన రత్లాం రేంజ్ డీఐజీ మనోజ్ కుమార్ సింగ్.. అతనిపై భారత శిక్షాస్మృతిలోని 285, 296, 3 (5) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కాగా.. ధాకడ్ భార్య మందసౌర్ లోని బని గ్రామంలో వార్డ్ నెంబర్ 8 నుంచి బీజేపీ మద్దతుతో ఎన్నికైన జిల్లా పంచాయతీ సభ్యురాలుగా ఉన్నారని తెలుస్తోంది. మరోపక్క ఈ ఘటనపై స్పందించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ దీక్షిత్... ఇలాంటి పనులు చేసే వ్యక్తులు పార్టీకి అవసరం లేదని అన్నారు.

# తీరంలో ఘోరం.. మయన్మార్ లో 427 మంది మృతి

**మయన్మార్ :**మయన్మార్ తీరంలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకొంది. ఇందులో భాగంగా... రెండు ఓడలు మునిగిపోవడంతో సుమారు 427 మంది రోహింగ్యాలు ప్రాణాలు కోల్పోయినట్లు ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది! మే 9, 10 తేదీల్లో ఈ ఘోర ప్రమాదాలు జరిగినట్లు వెల్లడించింది! ఈ రెండు ఓడ



ప్రమాదాల్లోనూ సుమారు 87 మంది బతికి బయటపడినట్లు తెలుస్తోంది.అవును... మయన్మార్ తీరంలో రెండు ఓడలు మునిగిపోవడంతో సుమారు 427 మంది ముస్లిం రోహింగ్యాలు ప్రాణాలు కోల్పోయినట్లు ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. ఈ విషయం పూర్తిగా నిర్ధారణ అయితే ఈ ఏడాది ఇప్పటివరకూ రోహింగ్యా శరణార్థులకు సంబంధించిన సముద్రంలో జరిగిన అత్యంత ఘోరమైన విషాదం ఇదే అవుతుందని ఓ ప్రకటనలో తెలిపింది.ఈ సందర్భంగా స్పందించిన ఐక్యరాజ్యసమితి శరణార్థి ఏజెన్సీ (యూ.ఎన్.హెచ్.సీ.ఆర్)... ఈ నెల ప్రారంభంలో మయన్మార్ తీరంలో రెండు ఓడ ప్రమాదాల నివేదికలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఓ ప్రకటనలో తెలిపింది! ఈ ప్రమాదాలకు సంబంధించిన ఖచ్చితమైన పరిస్థితులను నిర్ధారించడానికి మరింత కృషి చేస్తున్నామని తెలిపింది.ప్రాథమిక సమాచారం ప్రకారం 267 మందితో కూడిన ఒక నౌక మే 9న మునిగిపోయిందని.. అందులో 66 మంది మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారని తెలిపింది! అనంతరం.. మే 10న 247 మంది రోహింగ్యాలతో వెళ్తున్న మరో నౌక బోల్తా పడగా అందులో కేవలం 21 మంది మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారని వెల్లడించింది.వాస్తవానికి రోహింగ్యాలు మయన్మార్ లో నివసిస్తుంటారు. ఈ క్రమంలో.. అక్కడ సైన్యం మారణహోమం నుంచి తప్పించుకునేందుకు లక్షలాది మంది 2017లో బంగ్లాదేశ్ కు తరలిపోయారు. ఈ క్రమంలో మయన్మార్ లో గతేడాది సైనిక తిరుగుబాటు అనంతరం ఆ వలసలు మరింత పెరిగాయి. దీంతో.. దక్షిణ బంగ్లాదేశ్ లో శరణార్థి శిబిరాలు కిక్కిరిసిపోయాయి.ఫలితంగా అక్కడి పరిస్థితులు క్షీణించడంతో వారంతా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయేందుకు వలసబాట పడుతున్నారు. దీనికోసం ప్రమాదకర సముద్ర ప్రయాణాలను ఎంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే.. యూ.ఎన్.హెచ్.సీ.ఆర్. లెక్కల ప్రకారం 2024లో ఈ ప్రాంత జలాల్లో సుమారు 657 మంది రోహింగ్యాలు మరణించారు. దీనిపై ఐరాస తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది

# అదిగో కొడాలి నాని హైదరాబాద్ పెళ్లి వేడుకలో మాజీ మంత్రి



**హైదరాబాద్:**తీవ్ర అనారోగ్యంతో ముంబై ఆస్పత్రిలో చేరిన మాజీ మంత్రి కొడాలి నాని ఆరోగ్యం కుదుటపడింది. హైదరాబాద్ గచ్చిబౌలిలోనే ఓ వివాహ వేడుకకు హాజరైన కొడాలి వీడియోలు వైరల్ అవుతున్నాయి. తన అరెస్టుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందనే ప్రచారం, లుక్ అవుట్ నోటీసుల జారీ వేళ కొడాలి బయటకు రావడం ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. అరెస్టు పేరుతో తనను భయపెట్టలేరని స్పష్టం చేసేందుకే ఆయన ఇంటి నుంచి బయటకు వచ్చారని వైసీపీ చెబుతోంది.అనారోగ్యంతో కోలుకున్న కొడాలి నాని కొంతకాలం విశ్రాంతి తీసుకునేందుకు అమెరికా వెళతారని ఇటీవల ప్రచారం జరిగింది. అయితే ఆయనపై పెండింగు కేసులు బయటకు తీయడం వల్ల అరెస్టు నుంచి తప్పించుకునేందుకు విదేశాలకు పారిపోయే ప్రయత్నం చేస్తున్నారని కూటమి పార్టీలు విమర్శిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయన దేశం దాటకుండా ఉండేందుకు ప్రభుత్వం లుక్ అవుట్ నోటీసులు జారీ చేసింది. దేశంలో అన్ని విమానాశ్రయాలతోపాటు నౌకాశ్రయాలకు ఆన్ లైన్ లో ఈ నోటీసులు పంపింది.దీంతో కొడాలిని అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయంటూ రాజకీయ వర్గాల్లో ప్రచారం ఎక్కువైంది. గుండె సంబంధిత అనారోగ్యంతో ముంబై ఆస్పత్రిలో రెండు నెలల క్రితం చేరిన కొడాలి ఆరోగ్యంపై ఆయన అభిమానులు, అను చరులు, వైసీపీ కార్యకర్తల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు సమయంలో విజయవాడ వచ్చిన కొడాలి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తనను ఎవరూ టచ్ చేయలేరని వ్యాఖ్యానించారు. ఆ సమయంలో నెక్ట్స్ కొడాలి ఎపిసోడ్ అంటూ టీడీపీ నేతలు ప్రకటనలు జారీ చేశారు.అయితే కొడాలి నాని అనూహ్యంగా అనారోగ్యానికి గురికావడంతో ప్రభుత్వం కొంత వెనక్కి తగ్గిందని అంటున్నారు. అదే సమయంలో టీడీపీ నేతలు మాత్రం విమర్శలకు తగ్గలేదు. అరెస్టు నుంచి తప్పించుకోడానికే ఆరోగ్యంపై డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. కానీ, ప్రభుత్వం మాత్రం కొడాలి విషయంలో ఆచితూచి వ్యవహరించిందని చెబుతున్నారు. కొడాలి ఆరోగ్యం కుదుటపడాక అరెస్టు చేయాలనే ఆలోచనతో ఉన్న ప్రభుత్వం కొద్దిరోజుల క్రితం ఆ దిశగా పావులు కదిపిందని అంటున్నారు. మరోవైపు కొద్దికాలం రెస్ట్ తీసుకోవాలనే ఆలోచనతో అమెరికా వెళ్లాలని కొడాలి ప్రయత్నించినట్లు జరిగిన ప్రచారంతో కూటమి పార్టీలు అలర్ట్ అయ్యాయంటున్నారు. దీంతో ముందుగా ఆయనను కట్టడి చేసేందుకు లుక్ అవుట్ నోటీసులు జారీ చేయించారని అంటున్నారు.ఈ నేపథ్యంలో తాను అన్నింటికి రెడీ అన్న సంకేతాలు పంపేలా కొడాలి నాని బయటకు వచ్చారు. ఓ వివాహ వేడుకకు హాజరై తాను భయపడటం లేదని, ఎక్కడా దాక్కోలేదన్న విషయాన్ని తెలియజేశారు.

# శ్రీవారి సేవల్లో భారీ మార్పులు ఎన్నారైలకూ



**తిరుమల:**తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శ్రీవారిని దర్శించుకోవడానికి దేశం నలు మూలల నుంచి వచ్చే భక్తులతో క్రిక్కిరి సిపోతోంది. శుక్రవారం నాడు 74,374 మంది భక్తులు స్వామివారిని దర్శిం చుకున్నారు. వారిలో 37,477 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.02 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. శిలాతోరణం వరకు క్యూలైన్ ఏర్పడింది. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్‌లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అన్నప్రసాదాలు, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.శ్రీవారి సేవలను విశ్వవ్యాప్తం చేయాలని టీటీడీ నిర్ణయించింది. దీనికి అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని కార్యనిర్వహణాధికారి జే శ్యామలరావు అధికారులను ఆదేశించారు. టీటీడీ పరిపాలనా భవనంలో శనివారం 14 దేశాలకు చెందిన వివిధ రంగాల ఎన్నారై ప్రతినిధులతో వర్చువల్ సమావేశాన్ని నిర్వహించారు.

## షాకిస్తున్న బంగారం ధరలు.. నేడు ఏపీ, తెలంగాణాలో పసిడి ధరలిలా



**హైదరాబాద్:**బంగారం ధరలు మళ్లీ దూకుడును కొనసా గిస్తున్నాయి. గత నెలలో లక్ష దాటిన బంగారం ధర, మే నెలలో కాస్త తగ్గుతూ వచ్చింది. బంగారం ధరలు తగ్గుతున్నాయని సామాన్యులు సంతోషపడే లోపే మళ్లీ బంగారం ధరలకు రెక్కలు వస్తున్నాయి. ధరలు రోజు రోజుకి క్రమ క్రమంగా పెరుగుతున్న పరిస్థితి కనిపిస్తుంది .నేడు బంగారం ధరలు ఇలా95 వేల రూపాయల వరకు దిగివచ్చిన బంగారం ధరలు, తాజాగా మళ్లీ నాలుగైదు రోజుల వ్యవధిలోనే 98 వేల మార్కును దాటడం ప్రధానంగా కనిపిస్తుంది. ఇదిలా ఉంటే భారతదేశంలో 24 క్యారెట్ల బంగారం ధర నేడు 550 రూపాయలు పెరిగి 98,080 వద్ద విక్రయం అవుతుంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 500 రూపాయలు పెరిగి 89 వేల 900 రూపాయల వద్ద కొనసాగుతుంది.ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90 వేల 50 రూపాయలుగా కొనసాగుతుంది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,230 రూపాయలుగా ప్రస్తుతం విక్రయం అవుతుంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 89 వేల 900 రూపాయలు కాగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,080 రూపాయలు.తెలుగురాష్ట్రాల్లో బంగారం ధరలిలాఇదిలా ఉంటే తెలుగు రాష్ట్రాల్లోనూ బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. హైదరాబాద్లో 22క్యారెట్ల బంగారం ధర 89 వేల 900 రూపాయలు కాగా, 10గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర హైదరాబాద్లో 98,080 రూపాయలుగా కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నం తదితర నగరాలలో 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 89 వేల 900 రూపాయలు. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,080 రూపాయలుగా కొనసాగుతుంది.బంగారం ధరల షాక్ .. కొనటం కష్టమేమళ్ళీ బంగారం ధరలు పెరుగుతున్న క్రమంలో సామాన్య , మధ్య తరగతి ప్రజలు నిరాశకు లోనవుతున్నారు. బంగారం ధరలు తగ్గితే కొనుగోలు చేసుకుందాం అని భావించిన వారు ధరలు పెరుగుతున్న క్రమంలో బంగారం ధరలు ఇలా పెరిగితే కొనుగోలు చేయటం కష్టమే అంటున్నారు.

## అల్ప పీడనాలతో భారీవర్షాల హెచ్చరిక చేసిన రెండు సముద్రాలు



**హైదరాబాద్:**ఓవైపు నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకడంతో పాటు, మరోవైపు బంగాళా ఖాతంలో, అరేబియా సముద్రాలలో ఏర్పడిన అల్పపీడనాల కారణంగా రెండు తెలుగు రాష్ట్రాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. ఈ క్రమంలోనే తెలుగు రాష్ట్రాలలో వర్షాలు కురుస్తున్నాయి.అల్పపీడనాలు .. తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు
అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం బలపడనుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇది క్రమంలో ఇది వాయుగుండంగా తుఫానుగా మారుతుందని పేర్కొంది. అటు బంగాళాఖాతంలో సైతం ఈనెల 27వ తేదీన ఏర్పడే అల్పపీడనం కారణంగా రెండు తెలుగు రాష్ట్రాలలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ సంవత్సరం సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.నైరుతి రుతుపవనాలు కూడా చురుగ్గా ఈసారి ముందస్తుగా కేరళ తీరాన్ని తాకడంతో పాటు అల్పపీడనాల కారణంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నాలుగైదు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రెండు తెలుగు రాష్ట్రాలలో ను వర్షాలు పడే అనేక జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.ఏపీలో ఈ జిల్లాలకు వర్ష హెచ్చరికముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏలూరు, కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలలో ఈరోజు మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. అరేబియా మహాసముద్రంలో కొనసాగుతున్న అల్పపీడనం ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు, రేపు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.
ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్,వరంగల్, హైదరాబాద్, నల్లగొండ జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 నుంచి 7 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు నైరుతి రుతుపవనాలు కేరళ రాష్ట్రంలోకి ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ తెలియజేసింది.

## హైదరాబాద్‌లో భారీగా పెరిగిన ఇంటి అద్దెలు



**హైదరాబాద్:**ఓవైపు ట్రాఫిక్, మరోవైపు చినుకు పడితే రోడ్లపై నిలిచిపోయే నీళ్లు.. నగరవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారిపై మరో పిడుగు లాంటి వార్త. భాగ్యనగరంలో నివసించడం భారంగా మారిపోయింది. ఇంటి అద్దెలు అమాంతం పెరిగాయి. హైదరాబాద్ లో సౌకర్యవంతమైన ఇళ్లు దొరకాలంటే అధిక అద్దెలు చెల్లించాల్సిందే. కొవిడ్ తర్వాత భాగ్యనగరంలో ఇంటి అద్దెలు భారీగా పెరిగాయి. ఆ తర్వాత తాజాగా మరోసారి ఇళ్ల అద్దెలు పెరిగినట్లు తాజా నివేదిక ద్వారా అర్థం అవుతోంది.
రాష్ట్ర రాజధాని హైదరాబాద్.. ప్రస్తుతం దేశంలో ఉన్న మెట్రోపాలిటన్ సిటీల్లో ఒకటి. అటు టెక్, ఐటీ సంస్థలు.. ఇటు రియల్ ఎస్టేట్ రంగంలో ముందంజలో ఉంది భాగ్యనగరం. అయితే తాజాగా ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ అనరాక్ నివేదిక ప్రకారం హైదరాబాద్ లో ఆఫీస్ స్థలాల అద్దెలు భారీగా పెరిగినట్లు తెలిపింది. ముంబై టాప్ ప్లేస్ లో ఉండగా హైదరాబాద్ రెండో స్థానంలో ఉన్నట్లు నివేదిక స్పష్టం చేసింది.అనరాక్ అందించిన నివేదిక ప్రకారం.. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ ఇప్పుడు అత్యధిక ధర కలిగిన కమర్షియల్ మార్కెట్ గా నిలిచింది. ముంబై నగరంలోని ఆఫీస్ స్థలాల అద్దెలు టాప్ రేంజ్ లో పెరిగిపోయాయి. దీంతో ముంబై మెట్రోపాలిటన్ ప్రాంతం దేశంలోనే అత్యంత ఖరీదైన వాణిజ్య మార్కెట్ గా ఉంది. ఇక ఈ అద్దెల పెరుగుదలలో హైదరాబాద్ రెండో స్థానంలో ఉన్నట్లు అనరాక్ సంస్థ నివేదికలో స్పష్టం చేసింది.ముంబైలో గతంతో పోలిస్తే 28శాతం అద్దెలు పెరిగాయట. 2022లో చదరపు అడుగు రూ. 131 ఉండగా.. 2025లో చదరపు అడుగు రూ. 168కు పెరిగినట్లు నివేదిక స్పష్టం చేసింది. 2022 నుంచి 2025 మధ్యలో ముంబైతోపాటు ఢిల్లీ, హైదరాబాద్ నగరాల్లోనూ అద్దెలు పెరిగినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ లో ఆఫీసు స్థలాల అద్దెలు గత నాలుగేళ్లలో 24.1 శాతం పెరిగింది. ఇక ఢిల్లీలో 20శాతం పెరిగింది.

## ఏపీలో.. జూన్ 4 తరువాత



**విజయనగరం:**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప్రయ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం– జనసేన– భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూట మి ప్రభుత్వం.. పై వైఎస్ఆర్సీపీ సీనియర్ నా యకుడు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. ఘాటు విమర్శలు నంధించారు. ప్రతివక్ష నాయకుడిగా ప్రజల తరుపున చంద్రబాబు ప్రభుత్వాన్ని వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిలదీస్తే, కనీసం దానిపై సమాధానం చెప్పే స్థితిలో కూడా లేదని శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విజయనగరం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.ఏడాది కాలంలో హామీల అమలును అటకె క్కించిన ప్రభుత్వం తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే వైఎస్ జగన్‌పై వ్యక్తిగతంగా టీడీపీ– జనసేన– బీజేపీ నాయకులు విమర్శల దాడి చేస్తోన్నారని విమర్శించారు. తక్షణం ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వం క్యాలెండర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రశ్నించడానికే జూన్ 4వ తేదీన వెన్నుపోటుదినం ఆందోళనను నిర్వహించనున్నట్లు బొత్స సత్యనారాయణ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంగా అనుసరిస్తోన్న విధానాలపై మీడియా ముఖంగా ప్రతిపక్షనేత వైయస్ ఎద్దేవా చేశారు.

# దేశంలో కోవిడ్ కొత్త వేరియంట్లు ఆస్పత్రులకు కీలక ఆదేశాలు

**హైదరాబాద్:**గతంలో ప్రపంచాన్ని వణికించి వదిలిన కరోనా వైరస్ నుంచి తేరుకొని లక్షల కుటుంబాలు కాస్త ఉపశమనంగా ఉన్నాయి అని అంటున్నారు. నాడు కోల్పోయిన కుటుంబ సభ్యులు మిగిల్చిన దూరాన్ని కాస్త సర్దుకుని ఉంటున్నారని చెబుతున్నారు! ఈ నేపథ్యంలో తాజాగా మరోసారి పంజా విసురుతోంది కరోనా వైరస్! ఈ సందర్భంగా దేశంలో కొత్త వేరియంట్లతో ముంచుకొస్తుందని అంటున్నారు.అవును... కరోనా వైరస్ మరోసారి పంజా విసురుతోంది. ఇందులో భాగంగా.. దేశంలోని పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి. ప్రధానంగా పట్టణాల్లో కొత్త కేసుల సంఖ్య ఎక్కువగా ఉందని అంటున్నారు. ఈ సందర్భంగా... కోవిడ్ కొత్త వేరియంట్లు ఎన్.బీ.1.8.1, ఎల్.ఎఫ్.7 లను భారత్ లో గుర్తించినట్లు ఇండియన్ సర్స్–కోవ్–2 జినోమిక్స్ కన్సార్టియం (ఇన్సాకాగ్) తాజాగా వెల్లడించింది.వీటిలో ఎన్.బీ.1.8.1 రకం కేసు ఏప్రిల్ లో వెలుగుచూడగా.. ఎల్.ఎఫ్.7 రకానికి సంబంధించిన కేసులను మే



నెలలో గుర్తించినట్లు ఇన్సాకాగ్ తెలిపింది. ఈ సమయంలో... ముక్కు కారడం, జలుబు, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తాయని.. బాధితులు నాలుగు రోజుల్లోనే కోలుకుంటున్నారై వైద్య నిపుణులు చెబుతున్నారు!ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీతో పాటు కేరళ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఏపీ సహా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు వెలుగుచూస్తున్నాయి. ఈ క్రమంలో కేరళలో మే నెలలో ఇప్పటివరకూ 182 కేసులు నమోదైనట్లు ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ వెల్లడించిన సంగతి తెలిసిందే. మరోపక్క గత మూడేళ్లలో తొలిసారిగా దేశ రాజధాని ఢిల్లీలో 23 మందికి వైరస్ సోకిందని అంటున్నారు.దీంతో... ఢిల్లీ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇందులో భాగంగా... ఆస్పత్రుల్లో పడకలు, ఆక్సిజన్ సిలిండర్లు, టెస్టింగ్ కిట్లు, వ్యాక్సిన్ల లభ్యత సరిచూసుకోవాలని సూచించింది. దీంతో.. అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ఆసుపత్రులను అప్రమత్తం చేశాయి. ప్రభుత్వ ఆసుపత్రులు టెస్టింగ్ కిట్లు, బెడ్లు, ఆక్సిజన్ సిలెండర్ల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నాయి.కాగా.. ఇటీవల కాలంలో ఆసియా దేశాలు.. మరి ముఖ్యంగా చైనాతో పాటు సింగపూర్, థాయిలాండ్, హాంకాంగ్ లలో కోవిడ్ – 19 వ్యాప్తి విపరీతంగా ఉందంటూ కథనాలొస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా వారానికి వేల సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయి!

# విజయవాడ-గుంటూరు మధ్యలో వైసీపీ రాజధాని



**అమరావతి:**రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ఆలోచనలు రకరకాల చర్చకు దారితీస్తున్నాయి. ఆయన మళ్లీ ముఖ్యమంత్రి అయితే విజయవాడ–గుంటూరు మధ్యలో రాజధాని నిర్మిస్తారని వైసీపీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. దీంతో గతంలో లేవనెత్తిన మూడు రాజధానుల అంశం వెనక్కి వెళ్లినట్లేనని అంటున్నారు. గత ఎన్నికల్లో ప్రజలు మూడు రాజధానుల ప్రతిపాదనను తిరస్కరించడంతో జగన్ ఆలోచన మార్చుకున్నారని, విజయవాడ–గుంటూరు మధ్యలో 500 ఎకరాల్లో రాజధాని నిర్మాణానికి ఆయన సుముఖంగా ఉన్నట్లు చెబుతున్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్ రెండు రోజుల క్రితం నిర్వహించిన మీడియా సమావేశంలో రాజధాని అమరావతిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం అట్టహాసంగా నిర్మిస్తున్న అమరావతిపై తన అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఎప్పటిలానే రాజధాని కోసం వేల కోట్లు అప్పు చేయడాన్ని తప్పుబట్టారు. గతంలో తాను ప్రతిపాదించిన మూడు రాజధానులకు బదులుగా కొత్తగా విజయవాడ–గుంటూరు మధ్యలో నాగార్జున యూనివర్సిటీ భూముల్లో రాజధాని నిర్మించొచ్చు కదా? అంటూ ప్రతిపాదించారు. అక్కడ 500 ఎకరాల భూములు ఉన్నాయని, వాటిలో అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం నిర్మిస్తే సరిపోతుందని చెప్పుకొచ్చారు. ఆ తర్వాత గుంటూరు, విజయవాడ నగరాలు వాటింతట అవే అభివృద్ధి చెందుతాయని తన అభిప్రాయం వ్యక్తం చేశారు.
అయితే జగన్ ప్రతిపాదనలను కూటమి పార్టీల నేతలు విమర్శిస్తుండగా, వైసీపీ అనుకూల శ్రేణులు మాత్రం సమర్థిస్తున్నాయి. మూడు రాజధానుల ప్రతిపాదనపై వెనక్కి తగ్గిన జగన్.. అమరావతిని ఏకైక రాజధానిగా పరోక్షంగా అంగీకరించారని అంటున్నారు. అయితే ప్రభుత్వం రైతుల భూముల్లో భారీ భవనాలను కట్టడాన్ని వ్యతిరేకిస్తూ.. నాగార్జున యూనివర్సిటీ భూములను స్వాధీనం చేసుకుని రాజధాని నిర్మిస్తే డబ్బు ఆదా అవుతుందని తన ఆలోచన బయటపెట్టారని అంటున్నారు. అయితే జగన్ ఆలోచనలు కార్యరూపం దాల్చే అవకాశాలు లేవని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.ఇప్పటికే కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతి పనులను పట్టాలెక్కించదన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ప్రభుత్వానికి గుండెకాయ వంటి అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు భవనాల కోసం ఐకానిక్ టవర్ల నిర్మాణానికి టెండర్లు పిలిచారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా పునః ప్రారంభ పనులను మొదలపెట్టారు. ఇలాంటి సమయంలో జగన్ ప్రతిపాదన వృథా ప్రయాసగా కొట్టిపడేస్తున్నారు. అయితే వైసీపీ అధినేతలో వచ్చిన రాజకీయ మార్పుగా దీనిని అభివర్ణిస్తున్నారు. తొలి నుంచి అమరావతిలో రాజధానిని వ్యతిరేకిస్తున్న వైసీపీ.. ఇప్పుడు సీఆర్డీఏ పరిధిలోని నాగార్జున వర్సిటీలో రాజధాని నిర్మించాలని ప్రతిపాదించడం ద్వారా పరోక్షంగా అమరావతిని సమర్థించేనట్లేనా? అనే చర్చ జరుగుతోంది.మరోవైపు జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే ఆయన ప్రతిపాదన కార్యరూపం దాల్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుత ప్రభుత్వానికి ఇంకా నాలుగేళ్ల సమయం ఉంది. ఇదే టైంలో మరో మూడేళ్లలో రాజధానిని పూర్తి చేస్తామని కూటమి ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. దీంతో జగన్ ఆలోచనలు ఊహాలకే పరిమితమంటున్నారు. అంతేకాకుండా రాష్ట్ర రాజధానిగా అమరావతిని నోటిపై చేయించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభు త్వం ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు హోంమంత్రి అమితాషా ను కలిసి దీనిపై చర్చించారు. వచ్చే శీతాకాల సమావేశాల్లోనే రాజధాని అమరావతికి చట్టబద్ధత తీసుకురావాలని చూస్తున్నారు. దీంతో కూటమి ప్రభుత్వం ఎత్తుగడలను అడ్డుకోడానికి వైసీపీ ప్రయ త్నిసుందా? బీజేపీ పెద్దలతో పరిచయాలను ఉపయోగించుకుని బిల్లు పార్లమెంటుకు రాకుండా చూడగలదా? అనేది ఆసక్తి రేపుతోంది.

## తాళి కట్టే వేళ 'లవ్' బాంబ్.. చివరి నిముషంలో వధువు సంచలన నిర్ణయం

**హాసన్ :**సినిమాల్లో చూసినట్లుగానే.. పెళ్లి మండపంలో సరిగ్గా తాళి కట్టే సమయానికి అంతా ఒక్కసారిగా షాక్ అయ్యారు. పెళ్లి చేసుకోనంటూ వధువు మొండికేయడంతో వరుడితో పాటు, బంధువులు, పెద్దలు అందరూ నిర్ఘాంతపోయారు. ఈ ఘటన మే 23న హాసన్ పట్టణంలో జరిగింది.హాసన్‌లోని ఆదిచుంచనగిరి కల్యాణమండపంలో పల్లవి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు వేణుగోపాల్‌ల వివాహం ఘనంగా జరుగుతోంది. శాస్త్రోక్తంగా అన్ని పూజలు, సంప్రదాయాలు పూర్తయ్యాయి. వధూవరులను పెళ్లి వేదికపైకి తీసుకువచ్చారు. ఇంకేముంది, మాంగళ్య ధారణ కార్యక్రమం పూర్తి చేయడమే తరువాయి. సరిగ్గా అదే సమయంలో వధువు పల్లవి సడన్‌గా "ఈ పెళ్లి నాకు వద్దు!" అని తేల్చి చెప్పింది. అందరూ అవాక్కయ్యారు.లవర్ ఉన్నాడు.. అతడినే చేసుకుంటా!పల్లవి అక్కడితో ఆగకుండా.. "నేను వేరే అబ్బాయిని ప్రేమిస్తున్నాను, అతడినే పెళ్లి చేసుకుంటాను!" అని తెగేసి చెప్పింది. వెంటనే తన గదిలోకి వెళ్లిపోయింది. తల్లిదండ్రులు



ఎంత బుజ్జగించినా ఆమె వినలేదు. విషయం పోలీసుల దాకా వెళ్లింది. పోలీసులు వచ్చి రాజీ ప్రయత్నాలు చేసినా, పెళ్లికూతురు అస్సలు మెట్టు దిగలేదు.
లక్షలు ఖర్చు.. పరువు పోయింది!ఇంత పెద్ద నాటకం జరగడంతో వరుడు వేణుగోపాల్ కూడా తీవ్ర అవమానానికి గురయ్యాడు. "ఈ పెళ్లి నేను చేసుకోను!" అని స్పష్టంగా చెప్పేశాడు. ఈ పరిణామాలతో వధువు తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. పల్లవి మనసు మాత్రం కరగలేదు. పల్లవికి ప్రేమ వ్యవహారం ఉందని తమకు అస్సలు తెలియదని బంధువులు చెప్పారు. తెలిసుంటే ఈ పెళ్లి కుదిర్చేవాళ్లమే కాదని అన్నారు.తల్లిదండ్రులు షాక్‌లో ఉండటంతో ఏమీ మాట్లాడలేకపోయారు. పెళ్లి కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు. అన్ని రకాలుగా నష్టపోయారు. పెళ్లికొడుకు తరఫు వారు కూడా బాగా ఖర్చు చేశారు. ఆ మొత్తాన్ని పెళ్లికూతురు కుటుంబం నుంచి ఇప్పించాలని పోలీసులను కోరారు. పరువు తీశావు కదే! అని బంధువులు తిట్టుకుంటూ వెళ్లిపోయారు. ఈ ఘటనతో పెళ్లి మండపం రణరంగంగా మారింది. మరి ఈ పరిణామాల తర్వాత పల్లవి ఏం చేయబోతోంది? ఆమె ప్రేమించిన యువకుడు ఎవరు? అనేది తెలియాల్సి ఉంది.

# బంగ్లాలో మరో తిరుగుబాటు సైన్యం యూనస్



**బంగ్లాదేశ్:**బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంపై ఆర్మీ తిరుగుబాటు చేయనుందనే వార్తలు వెలువడుతున్నాయి. ప్రస్తుత ప్రభుత్వ తాత్కాలిక సారథి మొహమ్మద్ యూనస్, ఆర్మీ చీఫ్ వకర్–ఉజ్ జమాన్ మధ్య విభేదాలు తలెత్తినట్లు కథనాలు వస్తున్నాయి. దీంతో తాత్కాలిక ప్రభుత్వ సారథి యూనస్ తన పదవికి రాజీనామా చేయనున్నట్లు చెబుతున్నారు. దీనంతటికి ప్రధాన కారణం బంగ్లాలో ఎన్నికలు లేకుండానే తన ప్రభుత్వాన్ని కొనసాగించాలని యూనస్ భావిస్తుండగా, ఈ ఏడాది డిసెంబరులోగా ఎన్నిక నిర్వహించి ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని స్థాపించాలని ఆర్మీ కోరుకోవడమేనంటున్నారు.ఈ నేపథ్యంలో ముందు సంస్కరణలు ఆ తర్వాతే ఎన్నికలు అంటూ యూనస్ మద్దతుదారులు ర్యాలీ చేసేందుకు సిద్ధమయ్యారు. దీనిపై ఆర్మీ ఆగ్రహంగా ఉన్నట్లు చెబుతున్నారు. దీంతో ఏ క్షణంలో ఏమవుతుందనే టెన్షన్ ఎక్కువవుతున్నట్లు చెబుతున్నారు. తాత్కాలిక సారథి యూనస్ ఐదేళ్లపాటు పదవిలో కొనసాగాలని భావించడంతో ప్రస్తుతం బంగ్లాదేశ్ లో సంక్షోభం నెలకొనే పరిస్థితులు ఏర్పడ్డాయని అంటున్నారు.కాగా, డిసెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలని ఆర్మీ చీఫ్ వకర్–ఉజ్ జమాన్ ఇచ్చిన పిలుపునిచ్చిన తర్వాత తన పదవికి రాజీనామా చేస్తానని యూనస్ ప్రకటించడంతో ఉద్రిక్తతలు పెరిగిపోయాయి. ఎన్నికలు ఎప్పుడు జరిగితే అప్పుడు యూనస్ ప్రభుత్వ పదవీకాలం పూర్తవుతుంది. దీంతో ఆయనే ప్రధానిగా కొనసాగాలని కోరుతున్నవారు ఆందోళనలు చేస్తున్నారు.దేశంలో నిరుద్యోగ సమస్యపై మొదలైన ఉద్యమం హింసాత్మకంగా మారడంతో గత ఏడాది ఆగస్టులో బంగ్లాదేశ్ ప్రధానిగా షేక్ హసీనా తప్పుకోవాల్సివచ్చింది. ఉన్నపళంగా దేశాన్ని విడిచిపెట్టి వెళ్లిపోయారు. ఆ తర్వాత ఆర్మీ సహకారంతో తాత్కాలిక ప్రధానిగా యూనస్ బాధ్యతలు స్వీకరించారు. అయితే ఇప్పుడు ఆ యన స్థానంలో ఎన్నికల నిర్వహణకు పూనుకోవడంతో ఆయన మద్దతుదారులు మరో ఉద్యమాన్నికి తెరలేపుతున్నారు. ఈ పరిస్థితుల్లో తాను పదవిలో కొనసాగలేనని, మరో ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని విద్యార్థి నాయకులే ఏర్పాటు తెలిపింది.

# మహానాడు ముస్తాబు.. ఎవరూ ఊహించని రీతిలో

**కడప:**టీడీపీ పసుపు పండుగ మహానాడుకు మరో మూడు రోజులు మాత్రమే సమయం ఉంది. కడపలోని కమలా పురం–కడప నియోజకవర్గాల మధ్య ఉన్న శివారు ప్రాంతంలో హైవేను ఆనుకుని ఉన్న 200 ఎకరాల స్థలం లో నిర్వహిస్తున్న మహానాడుకు ఏర్పాట్లు వడివడిగా సాగుతున్నాయి. ఈ దఫా ఉన్న ప్రత్యేక పరిస్థితులు.. పార్టీ జోష్ కారణంగా మహానాడును అధిరిపోయేలా నిర్వహించేందుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.దీనిలో అనేక ప్రత్యేకతలు ఉన్నాయని పార్టీ నాయకులు చెబుతున్నారు. ఇప్పటికే మంత్రి వర్గంలోని సగానికిసగం మంది అమాత్యులు కడపకు చేరుకున్నారు. అక్కడే తిష్ఠవేశారు. ఏర్పాట్లు చూస్తున్నారు. ఇక, మొత్తంగా మూడు రోజులు నిర్వహించే మహానాడులో మూడు రోజులూ చాలా ప్రత్యేకతలు ఉండేలా చూస్తున్నారు. తీర్మానాలు కామనే అయినా.. ఈ దఫా తీర్మానాలతో పాటు భవిష్యత్తును కూడా ప్రస్తావించనున్నారు.ఇక, సభా ప్రాంగణాన్ని దేశ విదేశీ హంగులతో తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా సభా ప్రాంగణాన్ని విదేశీ పుష్పాలతో అలంకరిస్తున్నారు. ఇప్పటి వరకు దేశీయ పుష్పాలతో నే అలంకరించినా.. ఈ సారి మాత్రం ముస్తాబుకు ప్రాధాన్యం పెంచారు. దీనికి సంబంధించి కాంట్రాక్టును కూడా ఖరారు చేశారు. అదేవిధంగా భోజనాలను



కూడా ప్యాకింగ్ స్టయిల్లో అందించేందుకు రెడీ అయ్యారు. ప్రతిసారీ అక్కడే వండి వడ్డిస్తున్నారు.కానీ, ఈ సారి ఎక్కువ మంది వస్తారన్న అంచనాతో సుమారు 5 లక్షల మంది వరకు సభలకు హాజరయ్యే అవకాశం ఉందని తెలిసిన నేపథ్యంలో అంతమందికి అక్కడే వండించి వడ్డించడం ఇబ్బందిగా మారే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ సారి ప్యాకింగ్ సిస్టమ్‌ను ఎంచుకుంటున్నారు. దీని వల్ల ఇబ్బందులు కూడా ఉండబోవని తెలుస్తోంది. ఇక, పార్కింగు కు సభా ప్రాంగణానికి మధ్య అరకిలో మీటరు దూరం పెట్టారు. తద్వారా.. ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు.